వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 29, అక్టోబర్ 2024 16 పేజీలు



## సర్వేలో పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి..



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

# డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే కొత్తరేషన్ కార్డులు



2 లో..

త్వరలోనే తీరనున్న సమస్యలు
సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు త్వరలో పరిష్కారం
క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు ఆ కుటుంబానికి ఏ సరుకులకు, ఎంత పరిమాణానికి అర్హత ఉంది అన్న వివరాలు తెలిసిపోతాయి

ప్రభాతవార్త , వరంగల్ బ్యూరో: కొత్త రేషన్ కార్డుకు అప్లై చేసుకొవాలనుకునేవారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కొత్త కుటుంబ సభ్యుల పేర్లు చేర్చే ప్రక్రియపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫ్యామిలి డిజిటల్ కార్డుల అంశం కొలిక్కి రాగానే ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ మొదలవుతుందని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని వెల్లడించారు. డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారా అనే ఉత్కంఠ చాలా రోజుల నుంచి కొనసాగుతూనే ఉంది. అయితే తొలుత ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇచ్చిన తర్వాత ఈ ప్రక్రియ మొదలవుతుందని పౌర సరఫరాల అధికారులంటున్నారు. ఒక కుటుంబానికి రేషన్ కార్డుంది. రేషన్ మాత్రం భార్యభర్తలకే లబిస్తోంది.



2 లో..

# సింగరేణి స్థలాల్లో పెట్రోల్ బంకులు

సింగరేణి వ్యాప్తంగా 11 బంక్‌లు ఏర్పాటు
ఎనిమిదేండ్ల కిందటే ప్రతిపాదనలు
30 ఏండ్ల వరకు సింగరేణి స్థలాలు లీజుకు
900 మందికి పరోక్షంగా ఉపాధికి ప్రణాళికలు

భూపాలపల్లి,ప్రభాతవార్త: సింగరేణి సంస్థ ఆదాయ వనరులను పెంచుకోవటం కోసం మరో కొత్త విధానంకు శ్రీకారం చుట్టింది. గత ఎనిమిదేళ్ల క్రితం సింగరేణికి చెందిన ఖాళీగా ఉన్న స్థలాలలో లీజు పద్దతిలో పెట్రోలు బంక్‌లకు ఇవ్వటం మూలంగా పరోక్షంగా 900 మందికి ఉపాధి కల్పించటం కోసం ప్రతిపాదించింది. తాజాగా అట్టి ప్రతిపాదనకు కార్యరూపం చేపట్టిన సింగరేణి సంస్థ ఖాళీగా ఉన్న స్థలాలను 30 ఏళ్ల పాటు లీజు పద్దతిలో గుత్తేదారులకు లీజుకు ఇవ్వటం కోసం బిడ్‌లను ఆహ్వానించింది. సింగరేణి వ్యాప్తంగా వర్తక, వాణిజ్య పరంగా గుర్తింపు పొందిన ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను గుర్తించి లీజుకు ఇవ్వనున్నది.

## ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలి..



16లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి
ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కారం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధింత పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లడుతూ..ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 23 మంది బాధితుల నుంచి ఆర్జీలను స్వీకరించి, వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ...

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



16లో..

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించారు.



# ప్రేమ పేరుతో కానిస్టేబుల్ పెళ్లికి నిరాకరణ

యువతి కుటుంబ సభ్యుల ఆందోళన
కేయూ పోలీసులకు ఫిర్యాదు
కేసు నమోదు చేసిన పోలీసులు

2లో..

హనుమకొండ బ్యూరో ఇంచార్జ్, ప్రభాతవార్త : ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి వెళ్లాలనుకున్న యువతిని మోసగించాడో కానిస్టేబుల్. పెళ్లి చేసుకునేందుకు సిద్ధమై ఎంగేజ్‌మెంట్ చేసుకుని తీరా తనకో ప్రేమికురాలు ఉందని బుకాయించాడు.

# సింగరేణి స్థలాల్లో పెట్రోల్ బంక్‌లు

మొదటిపేజీ తరువాయి

దీంతో సింగరేణి స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని భావిస్తున్నది. లీజుకు ఇవ్వటం ద్వారా ఆదాయం సమకూరుతుందని సింగరేణి అధికారులు భావిస్తున్నారు. ఇటీవల ఏడు ఏరియాల్లో పెట్రోల్ బంక్‌లను ఏర్పాటుకు ఇంధన సంస్థల నుంచి టెండర్‌లను పిలిచింది. 2016లో తొలుత సింగరేణి ఉద్యోగులకు క్వాలిటీ పెట్రోలు, డిజిల్‌ను అందించాలని భావించి సూపర్‌బజార్ల ఆద్వర్యంలో నిర్వహించాలని భావించింది. అందుకు అవసరమైన స్థలాలను సేకరించింది. హెచ్‌సిఎల్, బీపీసీఎల్, ఐఓసిఎల్ వంటి ఇంధన సంస్థలకు అప్పగించుటకు నిర్ణయం తీసుకుంది. అప్పట్లో తీసుకున్న నిర్ణయంను ఈ ఏడాది కార్యరూపంలోకి తీసుకువచ్చింది.

**30 ఏండ్ల లీజుకు.......**

సింగరేణి సంస్థకు సంబందించిన ఖాళీగా ఉన్న స్థలాలు అన్యాక్రాంతం కాకుండా లీజు పద్ధతిలో ఇంధన సంస్థలకు 30 ఏండ్ల లీజుకు మార్కెట్ విలువ ప్రకారం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. సింగరేణి ఏరియాలోని కొన్ని కార్మిక ప్రాంతాల్లో ఇంధనం కోసం నాలుగైదు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుండటంతో పెట్రోల్ బంకులకు బీజం పడింది. దీంతో యాజమాన్యం మందమర్రి, సెంటినరీకాలనీ, గోదావరిఖని, యైటింక్లైన్‌కాలనీ, భూపాలపల్లి, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లో బంకులను ఇంధన సంస్థలకు ఖాళీ స్థలాలను లీజుకు ఇవ్వనుంది. ఒక్కో బంకుకు 748 చదరపు అడుగుల నుండి 3617 చదరపు అడుగుల వరకు కేటాయించాలని, 20 నుంచి 30 ఏళ్ల వరకు లీజుకు ఇవ్వటంతో పాటు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి దాని విలువ పెంచుకునే విధంగా ప్రతిపాదించింది. ఈ టెండర్లు రూ. 23 లక్షల ధరావత్తు చెల్లించి అర్హలైన కంపనీలకు టెండర్లలో నవంబర్ 18వ తేదీ వరకు ఆఖరి తేదిగా యాజమాన్యం ప్రకటించింది.


**11 పెట్రోల్ బంకులు.......**

ఇదిలా ఉండగా మంచిర్యాల, మందమర్రి నేషనల్ హైవే 363 రోడ్డు పక్కన రెండు బంక్‌లు, ఆర్జీ 1 డివిజన్ గోదావరిఖనిలో ఆర్టీసి బస్టాండ్ ప్రాంతంలో ఒకటి, ఆర్జీ 2 డివిజన్ పరిధిలో గోదావరిఖని పోతనకాలనీ మద్య ఒకటి, రెడ్డికాలనీ సెంటినరికాలనీ మద్య ఒకటి, షిర్కే క్వార్టర్స్ దగ్గర ఒకటి, సెంటినరీకాలనీలోని పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిలో సీటు క్వార్టర్స్ వద్ద ఒక్కటి, భూపాలపల్లి డివిజన్‌లో కేటికే ఓసీపీ 2 దగ్గరలోని సీటూ ఎంసీ టైపు క్వార్టర్స్ వద్ద ఒకటి మణుగూరులోని పైలెట్ కాలనీలో ఒకటి, కొత్తగూడెం సంత ఏరియాలో ఒకటి బంక్‌లు ఔట్ లేట్లు నిర్మించేందుకు స్థలంను గుర్తించారు.

# భద్రాద్రి రాములోరి ప్రసాదం నాణ్యమైనదే

**-నిర్ధారించిన హైద్రాబాద్ ఫుడ్ లేబరేటరీ అధికారులు**

**-రామభక్తుల్లో వెల్లువిరిసిన హర్షాతిరేకాలు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి లడ్డూ ప్రసాదం నాణ్యమైనదేనంటూ ఫుడ్ లేబరేటరీ హైద్రాబాద్ అధికారులు నిర్ధారించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో భద్రాద్రి రామభక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. వివరాలలోకి వెళితే ... తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా దేశ నలుమూలల ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ తిరుమల తిరుపతి







వేంకటేశ్వరుని లడ్డూ ప్రసాదం నాణ్యతగా లేదని పలు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాద్రి దేవస్థాన ప్రసాదాల తయారీకు ఉపయోగించే పదార్థాలను తనిఖీ చేయాలని ఈవో ఎల్.రమాదేవి గత నెల 22వ తేదీన ఫుడ్ సేఫ్టీ అధికారులకు అధికారికంగా లేఖ రాసారు. దీంతో స్పందించిన ఫుడ్‌స్టేఫ్టీ అధికారులు 23వ తేదీన లడ్డూ, పులిహోర, చక్కెరపొంగలి, తదితర ప్రసాదాలలో వాడే పదార్థాలను, ముడి సరుకులను సేకరించి పరీక్షల నిమిత్తం తమ వెంట తీసుకుని వెళ్ళారు. దీంతో రామభక్తుల్లో ఉత్కంఠ నెలకొంది. పరీక్షలలో ఏమని సమాధానం వస్తుందోనని యోచించసాగారు. ఈ తరుణంలో సోమవారం హైద్రాబాద్ ఫుడ్ లేబరేటరీ అధికారులు భద్రా చలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో తయారు చేసే ప్రసాదంలో వాడే పదార్థాలు నాణ్యతమైనవేనని తెలపడంతో భద్రాద్రి రామభక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పనితీరుపై ప్రశంసల వర్షం కురిపించారు. గతంలో లడ్డూ తయారీ వ్యవస్థలో ప్రక్షాళన నిర్వహించి, ప్రసాదాల తయారీ ఏర్పాట్లలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారని గుర్తుచేసుకున్నారు. తిరుపతి లడ్డూ విషయంలో వెలువడిన వివాదం కారణంగా రామభక్తుల్లో సందేహం రాకముందే ముందస్తుగా తానే స్వయంగా ఫుడ్‌సేఫ్టీ అధికారులకు లేఖ రాసి పరీక్షలకు పంపడం అభినందనీయమని రామభక్తులు, స్థానికులు కొనియాడారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

*ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎన్.శ్యామ్‌కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50శాతం వైకల్యంఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్‌లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బొనకల్లు మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని దానిని అమ్ముకునేందుకు ఎన్‌ఓసి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7రోజులలో రిపోర్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు,సన్నరకంలతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం సభినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జెడ్పి సిఈవో దీక్షారైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు కలెక్టరేట్ ఏఓ అరుణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే కొత్తరేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి

అలాగే వారి ఇద్దరు పిల్లలకు రావట్లేదు, మరో కుటుంబంలో మెట్టినింట రేషన్ కార్డులో కోడలి పేరు చేరలేదు. అలాగని పుట్టినింట కార్డులోనూ లేదు. పెళ్ళయి అత్తారింటికి వెళ్లాక ఆమె పేరును పుట్టింటి కార్డులోంచి తొలగించారు. సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు పౌర సరఫరాల శాఖ వర్గాల సమాచారం రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్ త్వరలో కొత్తరేషన్ కార్డులు రేషన్ కార్డుల్లో అర్హులైన కొత్త కుటుంబ సభ్యుల పేర్లను చేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిసిది. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశం కొలిక్కి రాగానే ఈ విషయంపై కీలక నిర్ణయం ఉంటుంది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేరన్లను చేర్చే ప్రక్రియ మొదలవుతుంది. ఆ తర్వాత నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది అని ఉన్నతాధికారులు చెప్పారు. కుటుంబాలు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ ఇన్నాళ్లూ వాటిని పరిశీలించలేదు. వాటిని ఆమోదిస్తూ ప్రభుత్వం రేషన్ కార్డులు, అందులోని లబ్దిదారుల సమాచారం అంతా అందులో చేరిపోయేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించనున్నట్లు తెలిపారు.

**క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు..** ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు ఆ కుటుంబానికి ఏ సరుకులకు, ఎంత పరిమాణానికి అర్హత ఉంది అన్న వివరాలు తెలిసిపోతాయి. ఆ మేరకు రేషన్ ఇస్తారు. తర్వాత అర్హత కలిగిన కుటుంబ సభ్యులను చేర్చే దరఖాస్తుల్ని పరిశీలించి ఆమోదిస్తే వారి సమాచారం కూడా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో చేరిపోతుందని పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పూర్తి చేసే చర్యలు చేపట్టాలి

**- మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య**



*కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

ప్రజావాణికి వచ్చినటువంటి దరఖాస్తులు త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమీషనర్ అభిషేక్ అగస్త్య వివిధ విభాగాల అధికారులను ఆదేశించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయలో సోమవారం కమీషనర్ అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. బైపాస్‌రోడ్‌లో నివశిస్తున్నటువంటి ఒక ఇంటి యజమాని తమ ఇంటి వెనుకాల పాత ఇనుపకొట్టు వారు ప్రతి వారం ప్లాస్టిక్‌ని తగలబెడుతూ ఉండటం వల్ల బాగా పొగ వస్తుందని అధికారులకు చెప్పిన వినిపించుకోవటం లేదని శానిటరీ సూపర్‌వైజర్‌ని పిలిచి ఆ దుకాణం వారికి వెళ్లి చెప్పిన ఫైన్ విధించాలని చెప్పగా శానిటరీ సూపర్‌వైజర్ వారికి రెండు రోజుల క్రితమే ఫైన్ వేశామని మరల తగలబెడితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పామని కమీషనర్‌కు వివరించడం జరిగింది. రాపర్తినగర్‌లో ఉంటున్న ఇంటి యజమానులు వారి ఇంటి ఎదురుగా వారు పశువుల పెంపకం చేపడుతున్నారని, ఆ పశువులను పెంచి ఆ పెండని గడ్డిని శుభ్రం చేయకుండా మొత్తం కాలువలోకి పడేస్తున్నారని వాటి వల్ల దోమలు ఎక్కువగా వస్తున్నాయని కంప్లైంట్ ఇస్తే శుభ్రం చేపిస్తామని సూపర్‌వైజర్ చెప్పడం జరిగింది. అదే విధంగా రెవెన్యూ కంప్లైంట్స్ ఎక్కువగా వస్తున్నందున ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అవి పరిష్కరించేలా చర్యలు చేపట్టారని ఆర్వోగారిని ఆదేశించడం జరిగింది.

# పలువురు ఉన్నతాధికారులు బదిలీలు

*ఖమ్మం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్‌గా బాద్యతలు నిర్వహించిన మధుసూదన్ నాయక్ మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. సిద్దిపేటలో జెసిగా పనిచేసిన శ్రీనివాసరెడ్డి ఖమ్మం అదనపు కలెక్టర్‌గా రానున్నారు.ఖమ్మంలో ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న డిఆర్‌వో స్థానానికి నిర్మల్‌కు చెందిన భుజంగరావు డిఆర్వోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఖమ్మంలో ఆర్డీవోగా పనిచేసిన గణేష్ తొర్రూర్‌కు బదిలీ కాగా, తొర్రూర్‌లో విధులు నిర్వహిస్తున్న నర్సింహారావు ఖమ్మం ఆర్డీవోగా రానున్నారు. జిల్లాలో ముఖ్యమైన పోస్టులకు సంబంధించిన పలువురు ఉన్నతస్థాయి అధికారులు బదిలీ కావడం వారి స్థానంలో వెంటనే ఆయా పోస్టులను భర్తీ చేయడం గమనార్హం.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని నిరుపేద విద్యార్థిని ఎంబీబీఎస్ విద్యకు ఆర్థిక సహాయం మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏ మోహన్ రావు అందించారు.బాలికల ఉన్నత చదువు కొరకు పేదరికం అడ్డుకాకూడదని నర్సంపేటలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఏ మోహన్ రావు వినోద అన్నారు.నర్సంపేట పట్టణానికి చెందిన ఉద్యమకారుడు,సామాజికవేత్త కల్లపల్లి ప్రణయ్‌దీప్ కూతురైన కల్లపల్లి ఉద్యమ కరుణ దీపు 2024 నీట్ ప్రవేశ పరీక్షలో 720 మార్కులగాను 526 మార్కులు సాధించి సూర్యాపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల యందు ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందడం జరిగింది కానీ నిరుపేదం పేదరికం మరియు ఇతర కారణాల వలన చదువుకు ఆటంకం కలుగుతుందని దీనికి సహాయం చేయాలని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా దీనికి సానుకూలంగా స్పందించిన ట్రస్ట్ చైర్మన్ ఏ మోహన్ రావు మరియు వినోద స్పందించి తన ఎంబీబీఎస్ చదువుకు రానున్న ఐదు సంవత్సరాలు ఆర్థిక సహాయము అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలల మరియు బాలికల చదువుకు పేదరికం ఇతర కారణాలు అడ్డుగా మారుతున్నాయని కానీ అటువంటి వారిని చేరదీసి వారి ఉన్నతమైన చదువుకు ఆర్థిక సహాయం మరియు వారి ఎదుగుదలకు పూర్తి సహకారం అందించుటకు గాను ట్రస్ట్ ఉద్దేశాలలో భాగంగా మేము ఈ యొక్క ఆర్థిక సహాయాన్ని తనకు కావలసిన ఫీజును ప్రతి సంవత్సరం చెల్లించడానికి ట్రస్టు నిర్ణయించిందని కావున తన లక్ష్యాన్ని సాధించడానికి మేము సహాయపడుతున్నామని తెలిపారు.అంతేకాకుండా మంచి ఉన్నతమైన మార్కులు సాధించి ప్రభుత్వ వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందిన ఉద్యమ కరుణదీపును ఈ సందర్భంగా అభినందించారు.ఈ సమయంలో మొదటి సంవత్సరం ఫీజు రూపాయలు 49వేల రూపాయలు డిడి రూపంలో అందించడం జరిగింది.ఈ యొక్క ట్రస్టు ద్వారా సహాయం మాకు అందజేసినందుకు గాను మేము కృతజ్ఞతలు చెల్లిస్తున్నామని విద్యార్థి ఉద్యమకరుణదీప్ మరియు తన తండ్రి ప్రణయ్ దీప్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.తాను డాక్టర్ చదువు పూర్తి చేసి నిరుపేదలకు కూడా సహాయం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం

మరిపెడ,అక్టోబర్28,ప్రభాతవార్త:




బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని దీని కోసం బిసిలు అంతా కలసి మరో ఉద్యమానికి నాంది పలకాలని బిసి రాజ్యాధికార సమితి మరిపెడ టౌన్ అధ్యక్షుడు అలువాల ఉమేష్‌చందర్ పెర్కొన్నారు. మున్సిపాలిటి కేంద్రంలో కుమ్మరిసంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బిసి రాజ్యాధికార సమితి క్షేత్రస్థాయి నాయకత్వ కమిటీల నిర్మాణ కార్యక్రమం అలువాల ఉమేష్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు. మొదటగా ఉమేష్‌చందర్‌ను మరిపెడ మండల బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉమేష్‌చందర్ మాట్లాడుతూ బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లకై నిరంతరం శ్రమిస్తానన్నారు. వీరేందర్ మాట్లాడుతూ త్వరలో గ్రామ కమిటీల నియామకం జరుగుతుందని బిసి నాయకులంతా ఉత్సాహంగా ముందుకు రావాలని కోరారు. కృష్ణయ్య, హరికృష్ణ, ముస్తాఫా, వేంనూరు శ్రవణ్, సాయికుమార్, సాయి, రమేష్, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ, బిసి యువకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన రేపూరి జనార్ధన్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సోమవారం మృతుని కుటుంబానికి మృతుని కుమారుడు రేపూరి వెంకటరెడ్డి భార్య సౌందర్యలను రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో అధ్యక్షుడు గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆరె వీరారెడ్డి, తోకల ఆదిరెడ్డి, తోకల తిరుపతిరెడ్డి, ఏదెల్లి అశోక్‌రెడ్డి, ఆరె భాస్కర్‌రెడ్డి, తోకల రాంరెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఆరె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26వ సారి రక్తదానం

### -అభినందించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో నర్సంపేటకు చెందిన ఏయస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 26వ సారి రక్తదానం చేశారు.వీరిని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఏసిపి కిరణ్‌కుమార్ అభినందించారు.అనంతరం డిసిపి రవీందర్ మాట్లాడుతూ రక్తదానం మరోకరికి ప్రాణదానమని అన్నారు.రక్తదానంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు.18 సంవత్సరాలు పైబడిన వారు రక్తదానం చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్, టౌన్ సిఐలు రమణమూర్తి, చంద్రమోహన్, సాయిరాం, ఎస్ఐలు రవికుమార్, మహేందర్, రాజేష్, వెంకటేశ్వర్లు, రఘుపతి, డివిజన్ పోలీసులు మరియు రాజు, రమేష్ పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం కన్వీనర్‌గా గండు రవి

నర్సంపేట, అక్టోబర్ 28,ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం కన్వీనర్‌గా గండు రవిని నియామిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాంయాదవ్ మరియు వరంగల్ జిల్లా ఇంచార్జీ సోల్తీ సారయ్య సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.నా నియమాకానికి సహకరించిన వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నిలారపు నరేందర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తీ రవి, నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 2018 పంచాయతీరాజ్ చట్టం అమలు చేయాలి

### -ఎంపీడీవో కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



2018 పంచాయతీరాజ్ చట్టం అమలు చేయాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. అనంతరం బొట్ల నరేష్ మాట్లాడుతూ నల్లబెల్లి మండల పరిధిలోని గుండ్లపాడు, రాంపూర్ మేడిపల్లి, రంగాపూర్, నందిగామ రేలకుంట వివిధ గ్రామాలలో పని చేస్తున్న మల్టీవర్కర్స్ వర్కర్ కేవలం దళిత సామాజిక వర్గానికి చెందిన వారే డ్రెస్ వేసుకొని పనిచేస్తున్నారన్నారు. మిగతా సామాజిక వర్గానికి చెందిన వారు గతంలో పనిచేశాము మేము కారోబార్లం మేము పనిచేయడం కాబట్టి మీరే పని చేయాలని దళిత సామాజిక వర్గానికి చెందిన వారిని పనిచేస్తున్నారన్నారు.ఈ విషయంలో గతంలో పనిచేసిన ఎంపీడీవోని మరియు ఎంపిటిసి, జిల్లా కలెక్టర్‌కు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఇ 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి ఒక్క మల్టీవర్కర్స్ వర్కర్స్ కులాలకు అతీతంగా పనిచేసే గ్రామ అభివృద్ధికి తోడ్పాడవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఐలయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ భూములపై సరైన ధృవీకరణ పత్రాలతో స్లాట్ బుక్ చేసుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు సరైన పత్రాలు ఉండి స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తహసీల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. రిజిస్ట్రేషన్ సైతం ప్రభుత్వ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే చేయడం జరుగుతుందని మండల ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో పనులు చేసుకోవచ్చు.వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్లు మరియు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగానే జారీ చేయబడుతాయి.కావున మండల ప్రజలు రెవెన్యూ సిబ్బందికి సహకరించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి తమ పనులు చేయించుకోవాల్సిందిగా కోరారు.

## రైతాంగానికి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలలో రైతు పండించిన వరి పంట క్వింటాకు 500బోనస్ కలిపి ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గట్టికొప్పుల రవి అన్నారు.సోమవారం నర్సంపేట తాసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ విశ్వప్రసాద్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇచ్చారు.ఈ సందర్భంగా గట్టికొప్పుల రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు క్వింటాలుకు 500బోనస్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా 50శాతం అమలు కాని రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని కోరారు.రైతు పండించిన పంటలకు మధ్యదళారులు ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థచే కొనుగోలు చేయాలని దళారీల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్లాల్, మనోహర చారి, సుధాకర్, కట్టన్న, నరేష్. వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఆకస్మాత్తుగా మృతిచెందిన పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సిరబోయిన అజేందర్(35) రోజు వారి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా సోమవారం ఉదయం చాతిలో నొప్పి రావడంతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆరోగ్యం విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ఎంజిఎంలో చేర్పించారన్నారు. చికిత్స అందేలోపే మృతిచెందాడన్నారు. కాగా విషయం తెలుసుకున్న గ్రామ నివాసి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజేందర్ కుటుంబం ఉండేందుకు ఇల్లు కూడాలేదన్నారు. చేతిలో చిల్లి గవ్వ లేక రెక్కల కష్టాన్నే అమ్ముకున్నాడన్నారు. అలాంటి కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో వారు వీధిన పడ్డారన్నారు. దీనిపై ప్రభుత్వ కాని, దాతలు కానీ ముందుకు వచ్చి ఆదుకోవాలన్నారు. వీరి వెంట బిక్షపతి, పెద్దవీరస్వామి, రమేష్, సంతోష్, సాంబయ్య, రాజు, వీరస్వామి, చేరాలు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పుల్ల వంశస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

**-అడిషనల్ డీసీపీ శోభన్ కుమార్**

*చిట్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పుల్ల వంశస్తులు విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అడిషనల్ డీసీపీ శోభన్ కుమార్,రిటైర్డ్ డీఎస్పీ సంజీవ్ రావులు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి(సి)లో పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పుల్ల వంశస్తుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డీసీపీ శోభన్ కుమార్, రిటైర్డ్ డీఎస్పీ సంజీవ్ రావులు హాజరై మాట్లాడుతూ పుల్ల వంశస్తులు సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందక పోవడం బాధాకరమన్నారు. విద్యపై దృష్టి పెట్టక పోవడం మూలంగానే వెనుకబడి ఉండటానికి ప్రధాన కారణమని తెలిపారు. చదవడం వల్ల భవిష్యత్‌లో ఉద్యోగాలతో పాటు వివిధ రంగాలలో అభివృద్ధి చెందుతామని చెప్పారు. ఏదైనా సమస్యలు ఉంటే సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. పుల్ల వంశస్తులు 43 గ్రామాల్లో ఉన్నారని చెప్పారు. అందరు ఐకమత్యంతో కలిసి ఉండాలన్నారు. నవంబర్ 15న ఉప్పల్ జరిగే పుల్ల వంశస్తుల ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో రిటైర్డ్ టీచర్ పుల్ల ఎడ్వర్డ్, అడ్వకేట్ పుల్ల రాజ్‌కుమార్, ఐఎన్‌టియుసి కార్మిక నాయకుడు పుల్ల రమేష్, పుల్ల శాంతి కుమార్, హెచ్‌ఎస్‌ఎ పుల్ల సాంబయ్య, ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, ఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్, ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు పుల్ల అశోక్, పుల్ల రవితేజ, పుల్ల ప్రతాప్, సమ్మయ్య, శైలేందర్, అశోక్, సదయ్య, ప్రదీప్, సుమన్, మరియు 100 మంది పుల్ల వంశస్తులు పాల్గొన్నారు.




## స్నేహితురాలి కుటుంబానికి సహచరుల ఆర్థిక సాయం

**-వేనోళ్ల పొగుడుతున్న గ్రామస్తులు**

*చిట్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



ఆపదలలో ఉన్నవారిని ఆదుకునే వారే నిజమైన స్నేహితులు అని రుజువు చేశారు. 2006 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న స్నేహితురాలి కుటుంబ పెద్దకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 18 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మూగల చంద్రయ్యకు ఇద్దరు కుమార్తెలుఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు అయినా మూగల రమ తండ్రి చంద్రయ్య అనారోగ్యం బారినపడిడ మంచం పట్టాడు. కుటుంబ భారమంతా పెద్ద కుమార్తె రమపై పడింది. ఈ విషయమై తెలుసుకున్నా ఆమె సహచరులైన 2006 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు. ఆమే కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు తండ్రి వైద్య ఖర్చుల కోసం సహాయం చేయాలని ఉపక్రమించారు. ఈ మేరకు సోమవారం రూ. 18 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. రమ మిత్రులు చల్ల శ్రీనివాసరెడ్డి, పిట్టల రాణి, గోల్కొండ మీనా, లక్ష్మి, రాణి, మిగతా సహచర బృందం రమకు ఆర్థిక భరోసా కల్పించడంపై గ్రామస్తులు వేనోళ్ల పొగడ్తలతో ముంచెత్తారా, రమ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సోలార్ వీధిలైట్ల కోసం వినతి

*చిట్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామానికి సోలార్ వీధిలైట్లు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా భర్త రత్నాకర్ రెడ్డి, గ్రామస్తులు పింగిలి శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం గ్రామపంచాయతీకి ఎలాంటి నిధులు రావడం లేదని, గ్రామంలో వీధిలైట్లు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని కోరారు. కలెక్టర్ ఫండ్ నుండి కనీసం 100 సోలార్ వీధిలైట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ పదవి ముగిసిన మాజీ సర్పంచ్ భర్త గ్రామంపై ఉన్న మమకారాన్ని ఈ విజ్ఞప్తి ద్వారా తెలియజేయడం విశేషం.



## అలకనందకు అరుదైన గౌరవం

**హర్షం వ్యక్తం చేసిన తల్లితండ్రులు**

*మల్హర్‌రావు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



మండలంలోని అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ గత రెండు సంవత్సరాల నుండి జిల్లా స్థాయి సాంస్కృతిక కళా వేదికలపై ఎన్నో రకాలుగా తన నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని ఎంతో మంది ప్రముఖుల చేతుల మీదుగా పలు రకాల అవార్డులు అందుకుంటూ పలువురి ప్రశంసలు అందుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా భరత నాట్యంలో రానిస్తున్న కుమారి ఆలకనంద రాథోడ్ భరత నాట్య నృత్య ప్రదర్శనలను యునైటెడ్ నేషనల్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిలింగ్ వారు వాటిని ఆధారంగా తీసుకొని అంతర్జాతీయ భరత నాట్యం అవార్డుకి ఎంపిక చేశారు. 23 నవంబర్ 2024 తమిళనాడు రాష్ట్రం ఊటిలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అలకనంద అవార్డుని అందుకోనున్నారు. కూతురు అంతర్జాతీయ అవార్డుకీ ఎంపిక అవడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, మరియు గ్రామస్తులు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు అలాగే భూపాలపల్లి బాలాజీ స్కూల్స్ యజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తూ అలకనందను అభినందించారు.

## నేరాలను అడ్డుకట్ట వేయడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

*కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



నేరాలను అడ్డుకట్ట వేయడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకంగా ఉంటుందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో ఆసుపత్రులు, మెడికల్ దుకాణాల అసోసియేషన్, వర్తక సంఘం, ఫెర్టిలైజర్స్ తదితర దుకాణాల వారితో సమావేశమయ్యారు. అతి త్వరలో 60 సీసీ కెమెరాలను మండల కేంద్రంలోని అనువైన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు గాను అందరు సహకరించాలని ఎస్సై పేర్కొన్నారు. ఏదైనా నేరాలు గానీ, ప్రమాదాలు గానీ జరిగినప్పుడు సీసీ కెమెరాలు ద్వారా కనుక్కొని కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు వీలుంటుందని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాలు, నిషేధిత వ్యాపారాలు, అనుమానస్పద వ్యక్తులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. దీంతో గ్రామాల్లో నేరాల నియంత్రణ జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై అభినవ్‌తో పాటు వివిధ వ్యాపార దుకాణాల యజమానులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు బుగులోని జాతర వేలం పాటలు

*రేగొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



మండలంలోని తిరుమలగిరి శివారు గుట్టల్లో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర వేలం పాటలు నేడు మంగళవారం రోజు నిర్వహించనున్నట్లు బుగులోని జాతర ఉత్సవ కమిటీ చైర్మనన రొంటాల వెంకటస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, లడ్డు పులిహోరా, పుట్నాలు పేలాలు అమ్ముకొనుటకు వేలంపాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలగిరి గ్రామపంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు ఈ వేలంపాటలు నిర్వహిస్తామని అన్నారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు 50,000 రూపాయలు, లడ్డు, ప్రసాదం అమ్ముకొనుటకు 50,000 పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు 3000 రూపాయలు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని చైర్మన్ వెంకటస్వామి తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*రేగొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



అనారోగ్యంతో మృతిచెందిన మృతుని కుటుంబానికి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దామా రాజు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఒక్కొక్కరు రూ. 1000 చొప్పున వేసుకొని మొత్తం 20 వేల రూపాయలను రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, కోశాధికారి మార్క కమలాకర్, సభ్యులు పాల్గొన్నారు.

## బిఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షునిగా బొడ్డు రాజబాబు నియామకం

*కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



బహుజన సమాజ్ పార్టీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరికిల్లా రాజా నర్సయ్య, కోశాధికారి నర్ర గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు గార్ల సమక్షంలో మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ మంథని నియోజకవర్గం అధ్యక్షులుగా కాటారం మండలం కేంద్రానికి చెందిన బొడ్డు రాజబాబును కమాన్‌పూర్ మండల్ పెంచికల్ పేట గ్రామానికి చెందిన పూరెల్ల రాజేష్ నియోజకవర్గ కార్యదర్శిగా నియమించడం జరిగిందని సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలనుండి బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామ గ్రామానా విస్తరింపచేస్తూ బడుగు, బలహీన, అనగారిన వర్గాలకు పార్టీని చేరువ చేయడంలో బొడ్డు రాజబాబు కీలక పాత్ర వహించి ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ మంథని నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని తెలిపారు. నమ్మకంతో నియామకానికి సహకరించిన జిల్లా కమిటీ నాయకులకు, నియోజకవర్గ ఇన్చార్జికి, హృదయపూర్వక ధన్యవాదముల తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

# మై భారత్ ఆధ్వర్యంలో యువతచే వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన

ప్రభాతవార్త- సుబేదారి:

వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి మేరా యువ భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర డివైవో చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఏసీపీ ట్రిఫిక్ వరంగల్, వరంగల్ హనుమకొండ కాజీపేట డివిజన్ యొక్క ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సహకారంతో ట్రిఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని వరంగల్, హనుమకొండ చౌరస్తా నుండి పోలీస్ హెడ్ కోటర్స్ నుండి అదాలత్ జంక్షన్ వరకు మేరా యువ భారత్ వాలంటరీ, యూత్ విద్యార్థిని విద్యార్థులచే ట్రిఫిక్ జంక్షన్ల దగ్గర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ని వారికి తెలియపరుస్తూ వారి యొక్క ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కల్పించారు. ఈ యొక్క ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్, నెహ్రూ యువ కేంద్ర ఏసిటి దేవీలాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ఈసం నారాయణ, ఎక్స్ఎన్వైవి వెల్దండ సురేష్, మేరా యువ భారత్ వాలంటీర్లు యొక్క ప్రోగ్రాంలో



పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవాలు ఈ నెల 27వ తేది నుండి 30వ తేది వరకు కొనసాగాయి. ఇందులో భాగంగా నగరంలోని మార్కెట్ పరిసరాలను శుభ్రపరచడం, ఎల్లుండి ఆసుపత్రుల పరిసరాల్లో రోగులకు సహాయపడుట వంటి కార్యక్రమాలు జరుగనున్నాయని మై భారత్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు.

## అంగన్వాడి కేంద్ర్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త- సుబేదారి:



అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్పల్లిలో అంగన్వాడీ 1, 2 కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యనభ్యాసిస్తున్న చిన్నారుల వివరాలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను ఐసిడీఎస్ అధికారులు అంగన్వాడీ టీచర్లకు కలెక్టర్ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నేర్చుకున్న అంశాలను చిన్నారులు చెప్పగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాలింతలు గర్భిణులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో రోజు వారి కార్యక్రమాలను గురించి చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్లు వివరించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల సంఖ్య పెంచాలని, పూర్వ ప్రాథమిక పాఠశాల కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో విశ్వజ, పోషణ అభియాన్ డిసి సుమలత, సూపర్వైజర్లు ఝాన్సీ, స్వరూప, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ధి సంపద వనాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త- సుబేదారి:

తెలంగాణ దశాబ్ధి సంపద వనంలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ శివారులో ఉన్న తెలంగాణ దశాబ్ధి సంపద వనాన్ని కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ దశాబ్ధి సంపద వన కేంద్రంలో ఎన్ని మొక్కలను పెంచుతున్నారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు అందిస్తున్న నీటి సౌకర్యాన్ని గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొక్కలకు సరిపోను నీళ్లను అందించే సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో నాగపద్మజ, తహసీల్దార్ సదానందం, ఎంపిడివో అనిల్కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సౌత్జోన్ కబడ్డీ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :



చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఈనెల 30నుంచి నిర్వహించు సౌత్జోన్ కబడ్డీ పోటీలలో ఆర్ట్స్ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు బి.సాయితేజ, బి.ప్రవీణ్, ఎస్.అభిరామ్ పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు. ఈసందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాలలో విద్యా క్రీడలు సమానస్థాయిలో ఆదరిస్తున్నామని, ఇటీవల కేయూ పరిధిలోని మూడు జిల్లాలకు చెందిన విద్యార్థులకు అంతర్ కళాశాలల క్రీడా పోటీలు సమర్ధవంతంగా నిర్వహించామని, ఇందులో ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారని, క్రీడల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సౌత్జోన్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్, పీడీ డా.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన ఎన్సీసీ కాడేట్స్కు అభినందన

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :

ఈనెల 16నుంచి 25వ తేదీవరకు ఐజీసీ-ఆర్డీసీ క్యాంపు సికింద్రబాద్ మెహిదిపట్నం గారిసన్ గ్రౌండ్లోజరిగింది. వరంగల్ గ్రూప్నుంచి క్యాంపుకు యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్సీసీ ఎయిర్వింగ్ కాడేట్స్ వెంకటేశ్వర్లు, దినేష్, నవీన్ హాజరై ఉత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి అభినందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్సీసీ విద్యార్థలు ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, ఇంకా మంచి శిక్షణ పొంది ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్కు హాజరై కళాశాలకు పేరు ప్రతిష్టను తెచ్చి భవిష్యత్ తరాల ఎన్సీసీ కాడేట్స్కు ఆదర్శంగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఎన్సీసీ అధికారి ఫ్లైయింగ్ ఆఫీసర్ డా.బి.ప్రసాద్ పాల్గొన్నారు.






## శివాని కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రభాతవార్త- సుబేదారి:



న్యాయ సేవా అధికార సంస్థల ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట వద్ద గల శివాని బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు చైల్డ్ అబ్యూస్ గురించి, ప్రోక్సో చట్టం గూర్చి, బాల కార్మిక వ్యవస్థ గురించి, బాల్య వివాహాల గురించి న్యాయ సేవాధికార సంస్థలు అందించే సేవల గురించి న్యాయమూర్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సాయికుమార్, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ దేవుల్లపల్లి శ్రీకాంత్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, సఖి సెంటర్ లీగల్ అడ్వైజర్ హైమావతి, శివాని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సబితా పాల్గొని మాట్లాడారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

### -హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్రెడ్డి

ప్రభాతవార్త- సుబేదారి:



ప్రజాసమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో వినతులను అందించగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్రెడ్డి ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులకు సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 104 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వైవి.గణేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కిటకిటలాడుతున్న వరంగల్ రిజిస్టర్ కార్యాలయం

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ సుబేదారిలోని 100 ఫీట్ రోడ్డులో గల జిల్లా రిజిస్టార్ కార్యాలయం రెండు రోజుల సలవులు అనంతరం జిల్లా రిజిస్టర్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి తాకిడి పెరిగింది. సాయంత్రం, వరకు కూడా రిజిస్టేషన్లు చేయించుకునే వారి సంఖ్య పెరిగింది. దీంతో క్రమక్రమంగా మల్లి రియల్ ఎస్టేట్ పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రియల్ ఎస్టేట్ దందా లేకుండా ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.



# జవహర్ నగర్‌లో భూముల దందా

**అక్రమ నమోదుపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**
**అక్రమంగా కుటుంబ సభ్యులపై రికార్డు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**జవహర్‌నగర్, లింగాపూర్ నిరుపేద రైతులు**
**అక్రమ అసైన్డ్ పట్టాలను రద్దు చేయండి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మల వెంకటరెడ్డి**




**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూములను ములుగు మండలం పాల్సాబ్ పల్లి గ్రామానికి చెందిన పత్తి కోటేశ్వర్ రావు తనతో పాటు తన కుటుంబ సభ్యుల పేరున అక్రమంగా రికార్డుల్లో నమోదు చేసుకున్నారని, దీనిపై విచారణ జరిపి వారిని రికార్డు నుండి తొలగించాలని కోరుతూ జవహర్ నగర్ గ్రామ శివారులోని లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద బాధిత రైతులు సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. జవహర్ నగర్, లింగాపూర్ గ్రామానికి చెందిన సుమారు పదిమంది బాధిత రైతులు ములుగు కలెక్టరేట్‌కు చేరుకొని తమ గోడును జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గ్రామానికి చెందిన శివారు ప్రాంతంలో ఉన్న అటవీ భూములను తాము పోడు చేసుకొని సాగు చేసుకుంటున్నామని వారు తెలిపారు. పాల్సాబ్ పల్లి గ్రామానికి చెందిన కోటేశ్వర్ రావు సర్వే నెంబర్ 368 నెండి 1873 వరకు సుమారు 24 ఎకరాల 30 గుంటల భూమిని అక్రమంగా రికార్డుల్లోకి తనతో పాటు తన కుటుంబ సభ్యుల పేరున నమోదు చేసుకున్నారని వారు వివరించారు. పత్తి కోటేశ్వర్ రావు సర్వే.నెం 368/29 లో పత్తి లలిత పేరున 4.39 ఎకరాలు, 368/25 పత్తి రవీందర్ పేరున 4 ఎరాలు, 368/32 పత్తి కోటేశ్వర్ రావు పేరున 5 ఎకరాలు, 322/1 పత్తి స్వప్న పేరున 2.30 ఎకరాలు, సర్వే నెంబర్ 322/2 పత్తి మల్లయ్య పేరున 3.25 ఎకరాలు, సర్వే. నెంబర్ 323/2 సిరిపురం సుశీల పేరున 2.20 ఎకరాలు, 1873/అ సర్వే. నెంబర్‌లో పత్తి వెంకటమ్మ పేరున 4 ఎకరాలు నమోదు చేసుకున్నారు. మొత్తం 26 ఎకరాల 14 గుంటల భూమిని నాది అనగా నాగబెల్లి సత్యనారాయణతో పాటు మా గ్రామానికి చెందిన వారు కాస్తు చేసుకొని అనుభవిస్తుండగా, పత్తి కోటేశ్వర్ రావు తరచూ భూముల వద్దకు వచ్చి తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు కలెక్టర్‌తో మొరపెట్టుకున్నారు. పోడు చేయకుండా, మోకా మీద లేకుండా, భూమిని ఏనాడు సాగుచేయకుండా కేవలం ధరణి కోసం నమోదు చేసుకొని వాస్తవంగా మోకా మీద ఉండి సాగు చేసుకుంటున్నా నిరుపేదలమైన మమ్ములను బెదిరింపులకు గురిచేస్తున్నాడని వారు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మా యందు దయతలిచి వెంటనే విచారణ జరిపి, అక్రమంగా భూ రికార్డుల్లోకి వచ్చిన వారిని రికార్డుల నుండి తొలగించి, అసైన్‌మెంట్ పట్టాలను పరిశీలించి రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిజమైన నిరుపేద రైతులమైన తమను రికార్డుల్లోకి ఎక్కించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. గ్రీవెన్స్‌లో వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ. గఫూర్ భాషా, నాగవెల్లి సత్యనారాయణ, పిట్టల తిరుపతి, బెజ్జంకి సాంబరాజు, సరసాని రమాదేవి, సరసాని రవీందర్, వేముల మోహన్, గూడూరు సదాశివరెడ్డి, బానోతు వీరయ్య తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు**
**ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఎల్ రవి**




**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్ మరియు స్కాలర్స్‌షిప్స్‌ను వెంటనే విడుతల చేయాలని కోరుతూ డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి భారీ ర్యాలీ తో మంత్రి క్యాంప్ కార్యాలయంకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు వెళుతుంటే మార్గ మధ్యలోనే పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి పెండింగ్ లో ఫీజు రీయింబర్స్‌మెంట్స్ మరియు స్కాలర్‌షిప్స్ 8200 కోట్ల పైగా డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయకపోవడం వలన, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టల్ లేక గతం నుంచి ఎన్నోసార్లు అధికారులు తెలియజేసిన గాని ఇప్పటి వరకు ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించలేదని అన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరిపల్లి జీవన్, జిల్లా ఉపాధ్యక్షుడు జాగటి రవితేజ, అరుణ్, శ్రావణ్, మండల కార్యదర్శి కోగిల బార్లేశ్వర్, భరత్, పరిక రాహుల్, నరేష్, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి


**: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు**



**చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని తంగడపల్లి రోడ్డులో నాగుల కుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు నెలకొన్న సమయంలో వెంటనే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎఈ సతీస్, నాయకులు కానుగుల వెంకటయ్య, ఎండి.కలీల్, ఆవుల ఏసు, ఎజాస్, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్య, చెవ్వగోని వెంకటేశం, డా॥కాటం రాజు, చింతకింది అనసూయ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన జైనపల్లి కాంగ్రెస్ నాయకులు

*బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పాఈర్ట నాయకులు సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచు బెజ్జింకి నరేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దూడల మధుగౌడ్, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు సత్తయ్య, నాయకులు బెజ్జంకి అమరేందర్‌రెడ్డి, నక్కీర్తి రాంచందర్, హరీష్, సోం ప్రేమ్‌కుమార్, మొరిగాడి బాలనర్సింహా, ఆరుమూళ్ల రాజు, కృష్ణ, కుమార్, సంతోష్ తదితరులున్నారు.

# ములుగు వార్త

## బీసీ సమాజ్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా రాజు

**నియామక పత్రం అందజేసిన ఆశాడపు దేవేందర్**
**బీసీలను ఏకంచేసి రాజ్యాధికారం కోసం పోరాడుతాం**



**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యరావు ఆదేశానుసారం బీసీ సమాజ్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా వేములపల్లి రాజును నియమిస్తూ బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ ప్రజాపతి నియామక పత్రంను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని ఇప్పించినందుకు వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని బీసీ లందరినీ ఏకం చేసి బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాడుతామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు వచ్చేంత వరకు బీసీ సమాజ్ పోరాటం చేస్తుందని తెలిపారు. బీసీలు అడుక్కునే స్థాయి నుండి ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. అతి త్వరలో బీసీ రాజకీయ పార్టీ ఏర్పాటు అయ్యే దిశగా ప్రణాళిక తయారవతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వేములపల్లి బిక్షపతి, కొత్తపల్లి బాబురావు, శ్రీకాంత్, ఒదెల రమేష్, ఒదెల శరత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

**డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామి దాసు**



**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** బాల కార్మిక వ్యవస్థను ప్రతి ఒక్కరు నిర్మూలించాలని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ అన్నారు. జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా పాలంపేట గ్రామంలో మధ్యప్రదేశ్‌కి చెందిన వలస కార్మికులు బాలలతో పని చేయిస్తున్నారనే సమాచారం మేరకు బాలలతో పని చేయిస్తున్న ప్రదేశాలను సందర్శించడం జరగింది. వలస కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఏ. నరేష్, సుమన్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన తేజస్విని

**చింతపల్లి,28అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తేజస్విని వాలీబాల్ యూ 14 విభాగంలో రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందని పాఠశాల ప్రధానో పాద్యాయులు నాగేశ్వర్‌రావు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని, పిడి రెహానా బేగం కృషి ఉందని అభినందించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని జిల్లా పరిషత్ హెచ్ఎం నాగేశ్వర్‌రావు, పిడి రెహనాబేగం, ఉపాద్యాయులు , గ్రామస్తులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# గిరి వికాసం అంటే ఇదేనా....!

పెద్దయన వంటి అధికారులు తూట్లు పొడిచె
ఐటిడిఎ పరిధిలో ఏ మండలం చూసినా గిరిజనుల అధ్వానమే
బోర్లు మంజూరులేక బీళ్లుగా మారిన వేలాది ఎకరాలు
అడవుల్లోని గిరిజన పిల్లలు చదువులు లేక అంధకారం
కోట్ల నిధులు కొల్లగొట్టి దారి మళ్లించిన గనులు
ఎల్లుండి కొమరంభీం వర్ధంతి ఉత్సవాలు





*తాడ్వాయి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:* గిరి వికాసం అంటే ఇదేనా అనే విధంగా గిరిజనుల బ్రతుకులు అధ్వానంగా అవుతున్నాయి. గిరిజన ప్రజలను విద్య, వైద్యం, అవ్యవసాయ పరంగా అభివృద్ధి చేసేందుకు ఐటిడిఏలకు కోట్లాది రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నాయి. ఈ విషయాన్ని బయటకు తెలియకుండా డిడి వంటి పెద్దోలు మటుమాయం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం 13 మండలాల నుండి 180 మంది లబ్దిదారులు బోర్లకు గత ఏడాది అర్జీ లు పెట్టుకున్నారు. గిరిజన రైతులు అర్జీలు ఐటిడిఏలోనే మాయమవుతున్నాయి. ప్రతి మండలానికి చెందిన 10 మంది, 17 మంది, ఏడుగురు ఈ విధంగా గిరి వికాసంలో ప్రజల ద్వారా అమ్ముబడ్డాయి. ఆదివాసీ గ్రామాలు అభివృద్ధి లేక అ డవులకే పరిమిత మవుతున్నట్లుగా ఉంది.

**గిరిజన పాఠశాలను పట్టించుకున్న దాఖలాల్లేవి :**

భవనాల చుట్టూ మట్టింతా కొట్టుకుపోయి బురదమయంగా మారాయి. తాడ్వాయి, కొడిసెల, బయ్యక్కపేట, కాల్వపల్లి, కోమటిపల్లి, ఈ పాఠశాలల భవనాల చుట్టూ మట్టంతా కొట్టుకుపోయి అ ధ్వానంగా కనిపిస్తుంది. కనీసం పాఠశాలలను డిడి ఏనాడైనా సందర్శిస్తే కదా? అవి ఏ విధంగా నడుస్తున్నాయో తెలుస్తుంది. ఏ పాఠశాలను సందర్శించి పరిశీలించారని అభివృద్ధి చెందుతాయి. తాడ్వాయిలోని ఏజిసి కళాశాల సమస్యలను ఇప్పటికీ పట్టించుకోలేదు. హాస్టల్ నిర్వహణ ఒక వైపు అయితే మరో వైపుగా విద్యా బోధన అందులోనే సాగుతుంది. కళాశాల బాలికలు అ వస్థలు పడుతున్నారు.

**కొమరం భీం వర్ధంతికి పీవోని ఆహ్వానించిన తుడుం దెబ్బ :**

తాడ్వాయి మండల కేంద్రంలో ఎల్లుండి బారీ ఎత్తున నిర్వహించే కొమరం భీం వర్ధంతికి హాజరు కావాలని ఐటిడిఏ పివో చిత్రా మిశ్రా (ఐఎఎస్)ను ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు కోరగట్ల లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్, పాయం కోటేష్, మరి కొంత మంది నాయకులు మాట్లాడుతూ తాడ్వాయిలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తప్పకుండా వ స్తే గిరిజన సంఘాల పెద్దలు, ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు, రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజనుల అభివృద్ధి అంటే ఏమిటి అనే విషయాన్ని ఐటిడిఏ పీవో గిరిజనులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

# మండలంలో చేప పిల్లల పంపిణీ

-మత్స్యశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న



**గోవిందరావుపేట, ప్రభాతవార్త:** మండలంలోని గోవిందరావుపేట గ్రామంలో 163వ జాతీయ రహదారి పోచమ్మ గుడి సమీపంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం 100 శాతం సబ్సిడిపై 1,22,850 అందిస్తున్న చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా మత్స్య సహకార సంఘాల ఉపాధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న మాట్లాడుతూ మండలంలో ఉన్న 23 చెరువులకు, మూడు సొసైటీలకు మత్స్యకారులు ఆర్థికం గా బలోపేతం కావాలని ప్రభుత్వం పూర్తి సబ్సిడిపై చేప పిల్లలను అందించడం అభినంద నీయమన్నారు. అదే విధం గా చనిపోయిన మత్స్యకారులకు పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్‌ను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మత్స్యశాఖ ఫిషరీస్ రమేష్, ఫిషరీస్ అసిస్టెంట్ ఆఫీసర్ ఎం.మౌనిక, ఎం. హారిక, గోవిందరావుపేట ఏఈఒలు, పంచాయతీ సెక్రటరీలు, మత్స్యశాఖ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి

*వాజేడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*



ఉపాధ్యయ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ వీరభద్రప్రసాద్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఫామ్ 19 పై అవగాహన కల్పిస్తూ సంబంధిత బియల్ఓల ద్వారా ఫామ్ 19ని నింపి నవంబర్ 6వ తారీఖులోపు అందజేయాలని తెలిపారు. సంఘాలు ఉపాధ్యాయ ఓటర్లకు చైతన్యం కల్పించి ఓటరుగా ప్రతి ఒక్కరిని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ, ఎమ్ఈఓ వెంకటేశ్వరరావు, గిర్దావర్ కుమారస్వామి, ఉపాధ్యాయులు బియల్ఓలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీఓటు కై ధరఖాస్తు చేసుకోండి

... రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ పి గణేశ్



**ప్రభాతవార్త కన్నాయిగూడెం** ములుగు జిల్లా కలెక్టర్ టియస్ దివాకర ఆదేశాల మేరకు సోమవారం కన్నాయిగూడెం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూఇన్స్‌పెక్టర్ పి.గణేశ్ అధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆర్ఐ గణేశ్ మాట్లాడుతూ అర్హులైన ఉపాధ్యాయులందరు ఫామ్19ద్వారా ఓటు కోరకు దరఖాస్తు చేసుకోగలరని అలాగే ఓటును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనువాసు,ఎంపిడిఓ వనిత,టివర్స్‌యూనియన్ నాయకులు రవిందర్,అచ్చ అంజయ్య,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాత్రికేయులు కృషి చేయాలి

ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయించాలి
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి
ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్జల్ పాషా



**ఏటూరునాగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్జల్ పాషా అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సో మవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అబ్జల్‌పాషా మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా, పాత్రికేయులు కృషి చేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడే వారు తమ పద్ధతులు మార్చుకోవాలని హితవు పలికారు. సమాజంలో ఎంతో సముచిత స్థానం కలిగిన జర్నలిస్టుల విలువలు దిగజారిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడే జర్నలిస్టులను గుర్తించి అధికార యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సంఘ సభ్యులు సహకరించాలని త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉంటూ పాత్రియుల సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం అక్రిడేషన్ కలిగిన సభ్యుల వివరాలు సేకరించి వివరాలు పొందు పరిచారు. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు నూకా ప్రభాకర్, చింతలపల్లి వెంకటేశ్వర్లు, పర్వతాల లాలయ్య మరియు వసంత రమేష్, అలవాల శ్రీనివాస్, బోడ సత్యం, వాసు, బొల్లాని గౌరిశంకర్, గోపి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ముత్తేష్, ప్రతాప్, తిరుమల్, గంపల శివ, రమేష్, శేకర్, శ్రీను, రాకేష్, కిరణ్, రాజ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**వాజేడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 59వ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసిన అభిమానులు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు దంతులూరి ప్రసాద రాజు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ఆయురారోగ్యాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం మాజీ జెడ్పిటీసీ తల్లాడి పుష్పలత, సీనియర్ నాయకులు చెన్నం ఎల్లయ్య, తల్లడి ఆదినారాయణ, జగన్నాధరాజు, మల్లె దుర్గారావు, ఖాజా వలి, దాట్ల వాసు, కాళీ, భరత్, రాణి మేకల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా అధికారులు, మండలస్థాయి అధికారులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సమీక్షించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు జిల్లాలో కసరత్తు పూర్తయ్యిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సర్వేకోసం ప్రతీ 150కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్, డేటా ఆపరేటర్‌ను నియమించామన్నారు. అలాగే పది మంది ఎన్యుమరేటర్‌లకు ఒక సూపర్‌వైజర్, ప్రతీ మండలానికి నాలుగు నోడల్ అధికారులు ఉంటారని, మండల నోడల్ అధికారులను మానిటరింగ్ చేసేందుకు జిల్లాస్థాయిలో నోడల్ అధికారులను నియమించామన్నారు. ప్రభుత్వం నిర్దేశించే ప్రశ్నావళికి అనుగుణంగా ప్రతీ కుటుంబ సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఫార్మాట్‌లో పొందుపరచాలన్నారు. ఎన్యుమరేటర్, డేటా ఆపరేటర్‌లు తీసుకున్న వివరాలను నోడల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు నమోదు అవుతున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించే గడువులోగా సర్వే పూర్తయ్యేలా ఎన్యుమరేటర్‌లు, డేటా ఆపరేటర్లు, తగు శిక్షణ తీసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, సుశీల, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, కలెక్టరేట్ ఏవో మన్సూరి, అన్నిమండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గ్రీవెన్స్‌లో అధికారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో మొత్తం వివిధ సమస్యలపై 38దరఖాస్తులు బాధితులు సమర్పించారని తెలియచేశారు. దరఖాస్తులకు సంబంధించి ఆయా శాఖ అధికారులకు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 సుశీల, ఆర్డీవోలు వెంకన్న, కొమురయ్య, కలెక్టరేట్ ఏవో మన్సూరి, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# నేడు అందుబాటులో ప్రాథమిక ప్రచురణ ప్రతులు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*

ప్రత్యేక సమగ్ర సవరణ 2025ప్రాథమిక ప్రచురణను జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలలోని నిర్దేశిత పోలింగ్ స్టేషన్లలో ఈనెల 29(మంగళవారం) అందుబాటులో పెట్టనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభంలో ఈ జిల్లాలో 861పోలింగ్‌స్టేషన్లు ఉన్నప్పటికీ, నాలుగు కొత్త పోలింగ్‌స్టేషన్లను చేర్చడంతో మొత్తం సంఖ్య 865పెరిగిందన్నారు. జనవరి 1, 2025నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు ఫారం 6నందు దరఖాస్తు చేసుకోవాలని, ఎపిక్ వివరాలలో ఎలాంటి మార్పులు లేదా ఇతర ఓటరు సంబంధిత సమస్యల కోసం మీ సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వో, తహసీల్దార్ లేదా బీఎల్ఓలను సంప్రదించవచ్చునన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా జనగామ జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు కూడా ప్రాథమిక ప్రచురణ ప్రతులను అందచేశామన్నారు. ఈ ప్రాథమిక డ్రాఫ్ట్ లను ఈఆర్వో, ఏఈఆర్వో, తహసీల్దార్ కార్యాలయాలు, జనగామలోని ఐడీఓసీ వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. జనగామ జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చురుకైన భాగస్వామ్యం కలిగి ఉండాలని కలెక్టర్ కోరారు.

**– జిల్లాలోని ఓటర్ల సంఖ్య వివరాలు..:**

ఈనెల 29(సోమవారం) నాటికి జిల్లాలోని ఓటర్ల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ అసెంబ్లీ నియోజకవర్గం పురుషులు 120410, మహిళలు 124424, ఇతరులు 10, సర్వీస్ ఓటర్లు 133 ఉన్నాయని అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషుల ఓటర్లు 1,25,987మంది, మహిళ ఓటర్లు 1,29,898మంది ఉండగా ఇతరులు 3, సర్వీస్ ఓటర్లు 173 ఉన్నాయి. అదేవిధంగా పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం పురుషుల ఓటర్లు 1,27,270 మంది ఉండగా, మహిళా ఓటర్లు 1,29,967, ఇతరులు 13, సర్వీస్ ఓటర్లు 155 ఉన్నాయని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం

*చిల్పూరు, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*

చిల్పూరు మండలం పల్లగుట్ట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వెంకటాద్రిపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రైతులకు రెండులక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో వారికి అనేక సంక్షేమ ఫలాలు అందనున్నాయని తెలిపారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే



విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బిగ్రేడ్ 2,300 సన్నరకానికి అదనంగా 500బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని అన్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకవస్తే ఏ విధమైన అదనపు తూకం వేయడం, కోతలు విధించడం ఉండదని, గత ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాలలో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రజాపాలనలో రైతుల సంక్షేమం పూర్తిస్థాయిలో ఉంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఏడులక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళ తీయించిందన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలోపే 23లక్షల మంది రైతులకు 18వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబరు 9న సోనియాగాంధీ జన్మదినం వరకు 31వేల కోట్ల పంటరుణాలు మాఫీచేస్తామని సీఎం ప్రకటించారన్నారు. రైతులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య శిరీష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నూకల ఐలయ్య, బుగులు వెంకటేశ్వరస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఎమ్మార్వో సరస్వతి, ఆర్ఐ కాల్వల శ్రీనివాస్, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, వెంకటాద్రిపేట మాజీ ఎంపీటీసీ ఎన్నకుస కుమార్, పొలాపెల్లి రంజిత్‌రెడ్డి, ఎం.లింగారెడ్డి, బాలరాజు, వెంకటస్వామి, విజయ్, హరిబాబు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాకేంద్రంలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

*జనగామ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు తండ్రి సీపీఐ సీనియర్ నాయకుడు మంగళంపల్లి జనార్దన్ మృతిచెందగా సోమవారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి జనార్దన్ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలో ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల షాపు యజమాని తండ్రి స్వర్గం లక్ష్మీనారాయణ విపత్తును తట్టుకోలేక గుండెపోటుతో మరణించారు. ఈవిషయం తెలిసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. అదేవిధంగా అగ్నికి ఆహుతైన షాపింగ్‌మాల్స్‌ను ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# విధినిర్వహణలో పోలీసుల సవాళ్లను తెలిపేది ఓపెన్‌హౌస్

## - పిల్లలకు ఆయుధాల ఉపయోగాలపై అవగాహన

*జనగామ టౌన్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :*

విధినిర్వహణలో పోలీసులు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటారు, ఏవిధమైన ఆయుధాలను ఎలా ఉపయోగిస్తారనేది తెలియచేయడానికి ఓపెన్‌హౌస్ కార్యక్రమం తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని ఓంసాయి గార్డెన్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని జనగామ పోలీసులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు చాలా గొప్పవని, వారి త్యాగాలను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు పోలీసులు విధి నిర్వహణలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు, వారు ఏ విధమైన ఆయుధాలను ఎలా ఉపయోగిస్తారనేది తెలియచేయడానికి ఇలాంటి ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ జనగామ పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే ఆయుధాలు గన్స్, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, పోలీసు జాగిలాలు, బాంబ్‌స్క్వాడ్, పోలీసుశాఖ విధినిర్వహణలో ఏవిధంగా ప్రజలకు సేవచేస్తారు. వారు ఉపయోగించే ఆధాయుల గురించి అవగాహన కల్పించడం జరిగిందని, ఇవన్నీ తెలుసుకున్న విద్యార్థులు పోలీసుశాఖలోకి రానివ్వాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. కార్యక్రమంలో ఏసీపీ పి.పార్థసారథి, సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

### సమాజానికి అమూల్యమైన సంపద వయోవృద్ధులు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను మానవతా దృక్పథంతో త్వరగా పరిష్కరించాలని వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారం నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వయో వృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన**

వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపదని, వారు మన అందరికీ దిక్సూచి లాంటి వారని కలెక్టర్ సత్యశారద అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007, నిబంధనలు 2011పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేస్తూ జిల్లాలో వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సమర్ధ అమలుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 2007లో ప్రభుత్వం వయో వృద్ధుల సంరక్షణకు చట్టం అమల్లోకి తీసుకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం విశేష కృషి చేసి వారికి చేదోడు, వాదోడుగా నిలవాలని సూచించారు. తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. ఈ హెల్ప్ ఏజ్ ఇండియా రాష్ట్ర సమన్వయకర్త శ్యామ్ చట్టం, భిన్నమైన వృద్ధుల సమస్యలను సెక్షన్స్ ప్రకారం అమలుపై పూర్తి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, జడ్పీసీఈఓ రాంరెడ్డి, సంబంధిత విభాగాల జిల్లా అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సిబ్బంది, జిల్లా సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, జిల్లాలోని పలు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి

### జిడబ్ల్యుఎంసి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. పరిష్కారం కోసం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలసిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌ఛార్జి సిపి.రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్ పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాయిని సమీక్షా

*ప్రభాతవార్త- సుబేదారి:*

నియోజకవర్గ పరిధిలో అన్ని డివిజన్ల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా హనుమకొండ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం పట్ల కూడా కార్యాలయంలో సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ చాలా వరకు పనులు కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్లు వేసి ఇంకా పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్లకు నోటీసులు అందించి మళ్లీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసి ఎమ్మెల్యే భద్రకాళి బండు పనులు దాదాపు పూర్తి కావచ్చునని తెలిపారు. బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణంలో నిర్మించిన శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బంది ఉందని తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని లేని పక్షంలో ట్రాఫిక్ పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహానగరంలో ఉన్న మున్సిపల్ జవాన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు స్థానికంగా ఉంటూ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే పని చేయాని సానిటరి ఇన్స్పెక్టర్‌లను కానీ జవాన్‌లను కానీ వెంటనే పనుల నుంచి తొలగించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజీపేట మార్కెట్, బాలసముద్రం, ఎల్ఐసి పక్కన, పలు ప్రధాన కూడలిల వద్ద చిరు వ్యాపారులు కేటాయించిన స్థలాలలో కాకుండా రోడ్డు మీద వచ్చి వ్యాపారాలు చేయడం పట్ల ట్రాఫిక్‌కి ప్రజా రవాణాకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. సంబంధిత శాఖల అధికారులు పోలీస్ వారి సహాయంతో కేటాయించిన స్థలంలోనే వ్యాపారులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. స్ట్రీట్ వెండర్‌లను ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం. అందరికీ 15 రోజులు నిర్ణీత సమయం తెలియజేసి సమస్య పరిష్కరించాలని కాజీపేట సిమిడి, గోపాలపురం ప్రాంతాలలో చిన్నపాటి నీటి అసౌకర్యం ఉందని వెంటనే పరిష్కరించాలని, రానున్న వేసవి కాలం నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఎద్దడి లేకుండా చూడాలని లీకేజీలు లేకుండా చూడాలని చిన్న చిన్న పనులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కోతుల సంతతికి నివారణ చర్యలు చేపడుతూనే పట్టుకున్న పట్టుకున్న కోతులను పరిసర ప్రాంతాల్లో కాకుండా సూదూర అడవి ప్రాంతాల్లో వదిలేలా చూడాలని తెలిపారు. కుక్కల బెడద వలన కూడా చాలా వరకు సమస్యలు తలెత్తుతున్నాయి. కుక్కలకు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని టీకాలు ఇవ్వాలని ఎ పట్టిన వాటినిక పక్క కాలనీలో వదిలేయడం వలనల ఇబ్బందులు పెరుగుతున్నాయి. రెడ్ క్రాస్ వారితో సంప్రదించి వాటి నివారణపై మరింత అధ్యాయనం చేయాలని తెలిపారు. నగరంలో ఇప్పటికే ఉన్న, నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్‌లు హాస్పిటల్‌లలో మూత్ర విసర్జన శాలలు, పార్కింగ్ తప్పనిసరిగా ఉండేలా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని పార్కింగ్ ఇవ్వకుండా సెల్లార్‌లలో వారి వ్యాపారాలు కొనసాగిస్తూ పార్కింగ్ రోడ్డుపై వదిలేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కాలోజీ కళాక్షేత్ర నామకరణ బోర్డులలో తెలుగు,ఇంగ్లీషులలో ఉన్నప్పటికి ఉర్దు బోర్డు కూడా ఉండాలని తెలియజేశారు. శరవేగంగా పరిణితి చెందుతున్న నేపథ్యంలో నగరంలోని పలు జంక్షన్‌లలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని గోకుల్ జంక్షన్, పగడపల్లి దబ్బాల ప్రాంతాలలో వెడల్పు కార్యక్రమం మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు కలిసి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, విద్యుత్ శ్రాఖ, స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ, కూడా అధికారులు దేవదాయ శాఖ తదితరులు పాల్గొన్నారు



# వరంగల్ వార్త

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

### మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

*ఐనవోలు,అక్టోబర్28,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గాన్ని సోమవారం



ఎన్నుకున్నారు.రాష్ట్ర కార్యదర్శిగా వంగేటి అశోక్‌కుమార్,హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా సురేష్‌కుమార్,వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దుబ్బా శ్రీనివాస్,కార్యదర్శులు దొడ్డి మోహన్‌రావు,శ్రీరాం రవీందర్,గంటె శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య కార్యవర్గం ఐనవోలు శ్రీమల్లికార్జుస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో నాయకులు అడ్డగుడి సతీష్‌కుమార్,వెనిశెట్టి రఘు,మునీందర్, సదానందం ,వబ్బతి సత్యనారాయణ,వబ్బతి సంపత్,న్యాయవాది తాటికొండ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### టిపిఎస్‌లతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై సమీక్ష

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనతో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సోమవారం కౌన్సిల్ హాల్‌లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన రోజువారి లక్ష్యాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీఓ

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

వరంగల్ ఆర్డీఓగా నియమితులైన సత్యపాల్ రెడ్డి సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకు ముందు ఆర్డీఓగా విధులు నిర్వహించిన సత్యపాల్ రెడ్డి వరంగల్‌కు బదిలీ అయ్యారు.

## ధర్మగ్రహ దీక్షకు ఉపాధ్యాయులు తరలిరావాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సమస్యల సాధన కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్మగ్రహ దీక్షకు ఉపాధ్యాయులు తరలిరావాలని ఆ సంఘం బాధ్యులు అన్నారు. ఈ మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్‌కు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు సోమవారం ఈ దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్లు కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలలో కేవలం ఒకటి మాత్రమే ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఏడాదిక వస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు అన్నారు. ఇందుకోసం నవంబర్ 5న వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద, నవంబర్ 23న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపడుతున్న దీక్షకు ఉపాధ్యాయులు ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియూఎస్) జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటరమణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, జిల్లా గౌరవాధ్యక్షులు పిన్నింటి బాలాజీ రావు, చెన్నారావుపేట మండల బాధ్యులు తంగళ్లపల్లి రమణయ్య, హంస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్య ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని నర్సంపేట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. సబ్ సెంటర్‌లోని రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఇంకా పూర్తిగా తగ్గుముఖం పట్టలేదు అన్నారు. రోజు వారి ఇంటింటి సందర్శన చేయాలన్నారు. వీటితో పాటే ఆరోగ్య కార్యక్రమాలను తమ టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. సరోజ, సూపర్వైజర్ ప్రేమలత, ఎంఎల్‌హెచ్‌పి యమునా ఏఎన్ఎం పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యురాలు కంటే తిరుపతమ్మ కొద్ది రోజుల క్రితం రైలు ప్రమాదంలో మరణించగా ఆమె యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి యొక్క కుటుంబ సభ్యులను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల నాయకులు, మాజీ వార్డు సభ్యులు పొలిశెట్టి భాను, ఈదునూరి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘం అధ్యక్షుడిగా కృష్ణమాచార్యులు

చిట్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఉమ్మడి చిట్యాల, టేకుమట్ల మండలాల విశ్వబ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘం అధ్యక్షుడిగా కల్వచర్ల కృష్ణమాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం చిట్యాల టేకుమట్ల మండలాలలోని విశ్వబ్రాహ్మణ పౌరోహితులు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కల్వచర్ల కృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షులు నూతి సాంబమూర్తి చారి, ప్రధాన కార్యదర్శి మొగులోజు శివకుమార్ ఆచార్యులు, ప్రచార కార్యదర్శి బలబత్తుల రాజేశ్వరాచార్యులు, కోశాధికారి పోలజు అఖిలాచార్యులు, ప్రధాన సలహాదారులు మియాపురం రమేష్ చార్యులు, సలహాదారులు పెండ్యాల ప్రభాకరాచార్యులు, అమ్మోజు వేదచార్యులు, పెద్దోజు రాకేష్, ఆచార్యులు, వడ్లూరి బ్రహ్మాచార్యులు, మంచోజు జగదీశ్వరాచార్యులు, మడిపోజు రాజేశ్వరాచార్యులు, కేశోజు విరాట్ సూర్య తేజాచార్యులు, బొమ్మకంటి రాజేశ్వరాచార్యులు, మొగులోజు వెంకటాచార్యులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రెండు మండలాలలో వివిధ గ్రామాలలోని పౌరోహితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు తెలిపారు.

## కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ విద్యార్థి నాయకుల అరెస్టు నిర్వహించారు. హనుమకొండ బాలసముద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ప్రభుత్వం సుమారు 100 కోట్లతో నిర్మించిన కళాక్షేత్రంలో, తెలంగాణ కోసం పాటలు పాడి, కళారూపాలను ప్రదర్శించి, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో పాలుపంచుకున్నటువంటి కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్ ఎస్ఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ తెలంగాణ కళారూపాలను జానపదాలు, ఒగ్గు కథ, బుర్రకథ లాంటి కళారూపాలతో మన తెలంగాణ గొప్పతనాన్ని భారతదేశ వ్యాప్తంగా చాటిచెప్పి, పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కళాకారుల విగ్రహాలను కళాక్షేత్రం లోపల ఏర్పాటు చేయాలని గత మూడు నెలలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులను, కవులను మేధావులను విద్యార్థులందరినీ ఏకం చేసి కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలు పెట్టేంత వరకు ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆదేవిధంగా విద్యార్థి సంఘాల నాయకులు ఠాగూర్, మణితేజ, కుమార్, కలాం, నదీంపాషా, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

ప్రభాతవార్త- బాలసముద్రం:

టిజిఎస్ఆర్‌టిసి హనుమకొండ డిపోలో నేడు సాయంత్రం 4 గంటల నుండి 5గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ మండల పరిధిలోని మండలాలు జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెంఖిలా వరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట, పరిధిలోని గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధి బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియచేయవలసిందిగా డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ కోరారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆర్‌టీసీ సేవలు వినియోగించుకోవాలి

రఘునాథపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త :



ప్రజల సౌకర్యార్థం కల్పిస్తున్న ఆర్‌టీసీ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పద్మ ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఖిలాషాపురం మంగల్‌బండ తండా పొట్టిగుబ్బడి తండా బండతండ వరకు జనగామ డిపో మేనేజర్ స్వాతి ఆదేశాల మేరకు మంగలిబండ తండ ఆర్‌టీసీ బస్సును పునః ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటు వాహనంలో ప్రయాణం చేయవద్దని, ఆర్‌టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని వికలాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, మీన్య నాయక్, ప్రవీన్‌కుమార్, ఆలేటి సురేందర్‌రెడ్డి, రాజు, కనకయ్య ఆర్‌టీసీ ప్రతినిధి కుర్ర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రఘునాథపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త :



రైతులు తాము పండించిన వరిధాన్యానికి ప్రభుత్వం అందించే సరైన మద్దతు ధర పొందాలని ఐకేపీ ఏపీఎం సారయ్య అన్నారు. సోమవారం మండలంలోని వెల్ది గ్రామంతోపాటు పలు గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వడ్లలోని తేమశాతం 17శాతం కన్నా ఎక్కువ రాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, అలాగే ఈ వానాకాలం సీజన్ నుంచి రైతులు పండించే సన్నవడ్లకు ప్రభుత్వం రూ.500బోనస్ ప్రతీ క్వింటాల్‌కు అందిస్తుందని, వడ్లు విక్రయించిన మూడురోజుల్లోనే రైతు తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆరేళ్ల సంధ్య, కార్యదర్శి గాదెపాక సుమలత, గుర్రాల రజిత ఆళ్ల రజిత, సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధును కలిసిన కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు

బచ్చన్నపేట, అక్టోబరు 28 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుల కోరిక మేరకు ఇమ్మడి జితేందర్‌రెడ్డి నీలం మధు ముదిరాజ్ దగ్గరకు తీసుకవెళ్లగా పెద్దమ్మ గుడి నిర్మాణానికి మీవంతు సహాయం చేయాలని కోరగా లక్షరూపాయలు విరాళం అందించి ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని, ముదిరాజ్ కులస్తులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో నీల బాపిరాజు, నీలమధు, జక్కుల మల్లయ్య, బుర్రి నర్సింహులు, గోనెల మహేందర్, బెజ్జరబోయిన అనిల్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి**

**చింతమల్ల రంగయ్య**

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. నర్సంపేట పట్టణ మహాసభలు పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైనా సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి



పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుకరావడానికి బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో మినవేశాలు లెక్కిస్తున్నదని, ప్రధానంగా రైతు రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బిజెపి దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం వివరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్యా సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, శాఖ కార్యదర్శులు ఎండి ఫరీదా, బిట్ర స్వప్న, వజ్జంతి విజయ, ఇప్పనతీష్, కలకోట అనిల్, ఉదయగిరి నాగమణి, విలియం కేరి, హన్మకొండ సంజీవ, మొలుగూరి రాజు, దాసరి నరేష్, గణిపాక ఇంద్ర, బి లక్ష్మి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కారింగుల సురేష్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా కారింగుల సురేష్ గౌడ్‌ని రాష్ట్ర కమిటీ నియమించినందుకు గాను సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కారింగుల సురేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కి వీరస్వామి గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, కొయ్యాడి ప్రశాంత్ గౌడ్ మరియు బిఆర్ఎస్ నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్యాక్స్ చైర్మన్ మారం రాము, సంగని సూరయ్య, కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్, తాటిపల్లి శివకుమార్, లావుడ్యా హరికిషన్, గుంటుక సోమయ్య, తోట సాంబయ్య, దాసరి శ్రీనివాస్, గాదె భద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలంలో సివిల్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలి

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వ విలేకరుల సమావేశాన్ని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గాన్ని మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి హెల్త్‌హబ్‌గా తయారు చేయడం జరిగింది. అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు. అదేవిధంగా నెక్కొండ మండలంలోని కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంలో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు. అదేవిధంగా నర్సంపేటలో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేటకు తరలిస్తున్నారని సమాచారం కావున ఇప్పుడున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజహరికిషన్‌నాయక్, సొసైటి చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపల్లి శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, గాదె భద్రయ్య, కారింగుల సురేష్‌గౌడ్, వాగ్యనాయక్, లింగ్య, తోట సాంబయ్య, బొల్లెబోయిన వీరస్వామి, పట్టణ మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు, ఖలీల్, సూరయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రానికి చెందిన మెరుగుర్తి ఎల్లస్వామికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితుల కాంగ్రెస్ ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో చేయూతనందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరికి పవన్, తదితరులు పాల్గొన్నారు.



## పట్టా హక్కుల సాధనకు రైతులు ఉద్యమించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్నటువంటి భూముల పట్టా హక్కుల సాధనకై రైతన్నలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మహాసభ బిల్లా భూపాల్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా ఈసంపెల్లి బాబు, మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి, పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకుబ్, మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద, భూక్య సమ్మయ్యనాయక్, కార్యదర్శి అబ్బదాసి అశోక్, ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామంలో భూసమస్యలు చాలా ఉన్నాయని వాటిపై పట్టా హక్కుల సాధనకై రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. అలాగే ఆరు గ్యారెంటుల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియగా అట్లాగే ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియగా అంటూ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు ప్రభుత్వం అవలంభించడం లేదని వాటిని వ్యతిరేకంగా పోరాడాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామమహాసభలో నూతన కార్యదర్శిగా తిరిగి అబ్బదాసి అశోక్‌ను మొగిళి జనార్ధన్‌రెడ్డి, చీనూరి యాకయ్య, చేనూరి యాకమ్మలు, పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## డిటిఎఫ్ సంఘం బాధ్యులు పరామర్శ ఆర్థిక సాయం

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నర్సంపేట మండల విద్యావనరుల నందు ఎంఐఎస్ కోఆర్డినేటర్, అవుట్‌సోర్సు ఉద్యోగిగా పనిచేస్తున్న సంగెపు భరత్‌కుమార్ తండ్రి సారంగపాణి ఇటీవల అకాలంగా మృతిచెందగా నర్సంపేట డిటీఎఫ్ మండల శాఖ సోమవారం నర్సంపేటలో భరత్‌కుమార్‌ను పరామర్శించి అతని కుటుంబానికి రూ.23వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. డిటీఎఫ్ మండల అధ్యక్షులు ఎస్‌కే. సర్దార్, జిల్లా ఉపాధ్యక్షులు దార్ల రవీందర్, జిల్లా కార్యదర్శి కే.కొమ్మాలు, కొర్ర రమేష్, బి.వెంకటేశ్వర్ ప్రసాద్, పాలడుగుల రాజేందర్, కే.నాగేశ్వర్, పి.మురళి, పి.శ్రీనివాస రావు, పి.రవి, బి.శోభన్‌కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, పి.రామస్వామి, ఎండి.ఖాజామైనొద్దిన్, సిహెచ్ రాంచంద్రయ్యలు పాల్గొన్నారు.

## బట్టు సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించిన (టఫ్) జిల్లా అధ్యక్షుడు నందగిరి

నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



గ్యాస్ బండి యాక్సిడెంట్ ప్రమాదంలో బట్టు సాంబయ్య సంరక్షణలో జీవనం సాగిస్తున్న బట్టు లక్ష్మి(80) రంగాపురం గ్రామంలో మరణించగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, డివిజన్ అధ్యక్షులు బొట్ల పవన్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్, మండల కార్యదర్శి కొయ్యడ కుమారస్వామి, రంగాపురంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడైన తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించారు. భారత్ గ్యాస్ యజమాన్యంతో మాట్లాడి మానవతా దృక్పథంతో నిరుపేద మృతురాలు కుటుంబమైన బట్టు సాంబయ్యకి ఆర్థిక సహాయం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించిన భారత్ గ్యాస్ యజమాని అల్లం శౌరెడ్డికి ఉద్యమకారుల ఫోరం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## మల్టీ పర్పస్ వర్కర్లకు మిషన్‌భగీరథపై శిక్షణ ముగింపు

దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో మల్టీ పర్పస్ వర్కర్లకు మిషన్ భగీరథపై నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమ సోమవారం నాటికి ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో అరుందతి మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్లకు బోరింగులపై మిషన్ భగీరథ లీకేజిలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. అనంతరం మల్టీ పర్పస్ వర్కర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఇ మంగీలాల్, ఎంపివో శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై సత్వర సేవలు పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజల సమస్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ వారికి సత్వర పరిష్కారాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా సమస్యల విజ్ఞానాలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆత్మీయంగా మట్లాడుతూ..మీ పేరేంటి, ఏ మండలం, సమస్య ఏంటి చెప్పండి అంటూ ప్రాథమిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా స్వీకరించి, వాటికి తగిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

**-ప్రజావాణిలో వచ్చిన సమస్యల దరఖాస్తులు కొన్ని ..**

కాటారం గ్రామం, మండలానికి చెందిన పయ్యావుల పర్వతాలు తనకు 30 గేదెలు ఉన్నాయని వాటి సంరక్షణకు ఉపాధి హామీ పథకం కింద క్యాటిల్ షెల్టర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నానని, ఏపీఓ అంచనాలు తయారుచేసి పిడగి కార్యాలయానికి పంపించారని ఇంతవరకు మంజూరు కాలేదని కావున తనకు ఉపాధి హామీ పథకంలో కాటిల్ షెల్టర్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డీఓకు ఎండార్స్మెంట్ చేశారు.

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సెక్యూరిటీ, పేషేంట్ కేర్ మరియు శానిటేషన్ సిబ్బంది రెండు నెలలుగా వేతనం సరిగా రావడం లేదని, నెల వేతనం 15 వేలు కాగా 11 వేలు మాత్రమే ఇస్తున్నారని ఈపీఎఫ్, ఈఎస్ఐ కటింగ్స్ గురించి అడిగితే సరియైన సమాధానం, ఇవ్వడం లేదని, గత రెండు సంవత్సరాలు నుండి ఒకటే యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ఐడి కార్డ్స్ ఇవ్వడం లేదని, యూనిఫామ్ కొరకు తమ నుండి 4200 వసూలు చేసి ఒకటే ఇచ్చారని క్రమం తప్పక ప్రతి నెల వేతనాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఎండార్స్మెంట్ చేశారు. మహాదేవపూర్ మండలం, అంబటిపల్ల గ్రామానికి చెందిన పత్తి బుచ్చయ్య 2023 సంవత్సరం వరకు గ్రామ రెవెన్యూ సహాయకులుగా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో విధుల నిర్వహించానని వీఆర్వోలకు పదోన్నతులు కల్పనలో భాగంగా తనకు చైన్ మెన్ పదోన్నతి కల్పిస్తూ ఆర్డిఓ కార్యాలయం భూపాలపల్లి నియమించారని తాను దివ్యాన్గుడనని, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధురాలైన తల్లి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నదని, తన ఆరోగ్య సంరక్షణ బాధ్యత తనపై ఉందని 50 కిలోమీటర్ల దూరం నుంచి రావడం, పోవడం చాలా ఇబ్బందిగా ఉందని తన పరిస్థితిన పరిశీలించి మహాదేవపూర్ లేదా పలిమేల తహసిల్దార్ కార్యాలయమునకు డిప్యూటేషన్ కానీ బదిలీ కానీ చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టరన తగు చర్యలు నిమిత్తం కలెక్టర్ ఏఓకు ఎండార్స్మెంట్ చేశారు. తాడిచర్ల గ్రామానికి చెందిన సోనా మరికొందరు తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో 2010లో 49 ఇండ్లు తీసుకున్నదని అట్టివారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గత రెండు సంవత్సరాల క్రితం పరిహారం ఇచ్చారని కానీ మైనర్ మరియు మేజర్ పిల్లలకు పరిహారం ఇంకనూ ఇవ్వలేదని కావున నష్టపరిహారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం కాటారం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# పెండింగులో ఉన్న నాలుగు డిఎలను విడుదల చేయాలి

**-తాహసిల్దార్‌కు ఉపాధ్యాయుల వినతి పత్రం**

*చిట్యాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



పెండింగులో ఉన్న నాలుగు డిఎలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సోమవారం తహసీల్దార్ హేమకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వినతి పత్రం అందజేసినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు కానుగుల రఘుపతి, ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్‌లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలతోపాటు పిఆర్‌సిని ప్రకటించాలని, త్రీ వన్ సెవెన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు మారబోయిన మహేందర్, శ్రీరామ రఘుపతి, బుర్ర సదయ్య, ఏదుల మనోహర్, పాల్గొన్నారు.

# సింగరేణి ఆద్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు

*భూపాలపల్లి, అక్టోబర్28, ప్రభాతవార్త*



సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో అధికారులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ హాజరు కాగా సమగ్రతా ప్రతిజ్ఞ చేపట్టారు. సంస్థలో పని చేయు ప్రతి ఉద్యోగి ప్రజా సేవకుడినని, ప్రజల శ్రేయస్సు కోసం విధులు నిర్వహిస్తున్నామని ఎల్లప్పుడు గుర్తించుకోవలెనని అన్నారు. ఈ సంవత్సరం సమగ్రత సంస్కృతి దేశ పురోభివృద్ధి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎస్ కవీంద్ర, గ్రూప్ ఆఫ్ ఏజంట్ వెంకట్రామిరెడ్డి, ఐఈడి ఏజిఎం జోతి, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, పర్సనల్ మేనేజర్ మారుతి, ఎస్ఈ పర్చేస్ ప్రదీప్, యూనియన్ నాయకులు శ్రీనివాస్, రాజేష్‌ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా కోఆర్డినేటర్‌గా పంతకాని సంపత్

*మల్హార్‌రావు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



దేశంలో ఎస్సీ రిజర్వేషన్ దుర్వినియోగం కాకుండా మరియు వారి సంక్షేమ సంస్కృతి సంప్రదాయాలు అలాగే రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుటకు కృషి చేస్తున్న జాతీయ రిజర్వేషన్ పరిరక్షణ సమితి(ఎన్ఎస్‌సిఆర్‌పిఎస్) సంఘమును తెలంగాణలో విస్తరణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా మండలంలోని వల్లంకుంట గ్రామానికి చెందిన పంతకాని సంపత్‌కు మరియు కో-కన్వీనర్‌గా వావిళ్ళ రవి, కమిటీ సభ్యులుగా పసుల నరేష్, భూతం మధుకర్, మేడిపల్లి సతీష్, వెల్ఫేర్ ప్రభాకర్, మస్కురి సాగర్‌లకు నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియమితులైన సభ్యులు మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన సమితి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమస్యలుంటే నిర్భయంగా తెలియజేయండి

**-భూపాలపల్లి ఎస్సై-2 రమేష్**

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు జంగేడులో సీఐ నరేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ నేతృత్వంలో జంగేడులో ఏమైఆ సమస్యలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ప్రజలకు మా పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశరు. ఈ కార్యక్రమంలో బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ సుధీర్, రాజ్ కుమార్, హోంగార్డ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు

*కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

కాటారం మండల విలాసాగర్ గ్రామంలో రాత్రి పూట అక్రమ ఇసుక డంపులు చేసి అక్కడి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఇసుక ట్రాక్టరును పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సోమవారం తెలిపారు. విచారణలో భాగంగా ట్రాక్టర్ ఓనర్ కందికొండ సమ్మయ్య, డ్రైవర్ సిద్దం అభిలాష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అభినవ్ తెలిపారు.



# పోలీస్ స్టేషన్‌లో ఓపెన్‌హౌజ్ కార్యక్రమం

*భూపాలపల్లి, అక్టోబర్28, ప్రభాతవార్త*



భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్సీ సంపత్‌రావు మాట్లాడుతూ ప్రతి ఏటా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పోలీసులు వినియోగించే వివిధ రకాల ఆయుధాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ సదూపాయం కల్పించాలి

*భూపాలపల్లి, అక్టోబర్28, ప్రభాతవార్త*

భూపాలపల్లి అటవీ గ్రామాలైన దూదేకులపల్లి, గొల్లబుద్దారం గ్రామంకు బస్ సౌకర్యం కల్పించుటకు చర్యలు తీసుకోవాలని సేవాలాల్‌సేన విద్యార్థి సంఘం రాష్ట్ర అద్యక్షులు గుగులోత్ సంతోష్‌నాయక్ సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అటవీ గ్రామమైన దూదేకులపల్లి గ్రామం నుండి గొల్లబుద్దారం పాఠశాలకు రావటానికి విద్యార్థులు బస్ సౌకర్యం లేనందున ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వారి కోసం బస్ సౌకర్యం కల్పించుటకు ఆర్టీసి వారిని ఆదేశించాలని కోరారు.



# నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త: గత నెల సెప్టెంబర్‌లో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్-1లో స్థానిక కృష్ణకాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబర్చి 72మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మధు తెలిపారు. సోమవారం ప్రతిభ కనబర్చిన వారికి ప్రశాంసపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీచైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ దూరదృష్టితో విద్యార్థుల స్వప్రయోజనాలకు అనుగుణంగా కరిక్యూలంను తీర్చిదిద్ది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముందుంచాలనే సంకల్పంతో విద్యార్థులకు నాలెడ్జ్ టెస్ట్‌లో తర్ఫీదు



ఇచ్చినట్లు తెలిపారు. మాథ్స్ టెస్ట్‌లో 30మంది, ఫిజిక్స్‌లో 16మంది, కెమిస్ట్రిలో 26మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన 72మంది విద్యార్థులు వచ్చే జనవరిలో జరిగే కాట్ లెవల్-2 పరీక్షకు హాజరవుతారని పెర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్ మధూర్, కృష్ణారావు, డీన్ నరేష్, లక్ష్మినారాయణ, యాకన్న, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-ప్రిన్సిపల్ శ్రీనివాసరావు**

మరిపెడ,అక్టోబర్28,ప్రభాతవార్త:



నేటి కాలంలో యువతియువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువతలో మాదక ద్రవ్యాల వినియోగం – నష్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి వారు మాట్లాడుతూ నేటి యువత చెడు అలవాట్లకు బానిసై తమ జీవితాన్ని నిర్వీర్యం చేసుకుంటున్నారన్నారు. భవిష్యత్తు నాశనమైపోతుందని దేశ ప్రగతికి మాదక ద్రవ్య రహిత సమాజం చాలా అవసరమన్నారు. సరదాకు అలవాటు చేసుకునే మాదక ద్రవ్యాల వల్ల అనారోగాల బారిన పడుతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచాలన్నారు. విద్యార్థులు, కళాశాల సిబ్బందిచే మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కళాశాలలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేసి పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**-పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ**

మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త: అర్హత కలిగిన ఉపాధ్యాయులందరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ అన్ని మేనేజ్‌మెంట్‌లోని ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలన్నింటిని పిఆర్‌టియు పరిష్కరిస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కెజిబివి, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌స్కూల్, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ మెడికల్ కళాశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎంజెబిసి, మైనార్టీ, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, 010 ద్వారా వేతనాలు ఇప్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలన్ని పరిష్కారం కావాలంటే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రాంత వాసి అయిన పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గీత, కళ్లెం వెంకట్‌రెడ్డి, హల్యానాయక్, లక్ష్మారెడ్డి, రామోజినాయక్, సుజాత, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## టపాసుల దుకాణదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

**-దీపావళి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి**

**-మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య**

మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త:



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని టపాసుల దుకాణదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ పండుగ సెలవుల్లో ఊళ్లోకి వెళ్లేవారు తమ ఇంట్లో ఉన్న విలువైన బంగారు ఆభరణాలు, డబ్బు ఉన్నట్లైతే వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. ఊరికి వెళ్లే ముందు ఇంటి ప్రక్కల వారికి అదేవిధంగా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. టపాసులు కాల్చేటప్పుడు చిన్నపిల్లలు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. టపాసులు కాల్చేముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పల్లెటూర్లలో గడ్డివాములు, గుడిసెలు ఉండే ప్రాంతాల్లో టపాకాయలు కాల్చకూడదని సూచించారు. దీపావళి పండుగను ప్రజలందరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండగును జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలు వహించాలి

**-మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద**

మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త:




ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని షీటిం ఎస్సై సునంద అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రసుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రేషర్స్‌డే కార్యక్రమానికి ఆమె హాజరై మహిళల భద్రత, రక్షణ, ర్యాగింగ్, ఉమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో డయల్ 100, షీ టీం నెంబర్‌లు 8712656935, 7901142009నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపక బృందం, షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్, భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

కురవి,అక్టోబర్28,ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం కురవి పట్టణశాఖ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తులస్యతండా నాయకులు మూడు లింగయ్య, కురవి గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, తుకారాంనాయక్, వీరన్న, ఆనందం, శరత్, శ్రీను, రాము, బాలాజి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్‌పటేల్ అవార్డు అందుకున్న ఐలయ్య

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త:



మండలంలోని జంగిలిగొండ గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సూరుగు ఐలయ్యమాదిగ తాను చేసిన సామాజిక సేవలకు గాను ఉత్తమ అవార్డుకు ఎంపికైయ్యాడు. ఈ మేరకు సోమవారం హైద్రాబాద్‌లోని చిక్కడపల్లిలో త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని మరింత ఉత్సాహంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

## బయ్యారంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు


బయ్యారం,అక్టోబర్28,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని గాంధీసెంటర్‌లో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం కాంగ్రెస్ నాయకులు, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వెంకటపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్‌చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంపత్, శ్రీనివాస్, నర్సయ్య, నాగరాజు, శ్రీనివాస్, కిరణ్, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సుమన్, లక్ష్మి గణేష్, రాకేష్, వెంకటలక్ష్మి, నిర్మల, రవీందర్‌రెడ్డి, ఉపేందర్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ అక్టోబర్28,ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం స్థానిక డిసిసి కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళినాయక్‌లు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు వెన్నం లక్ష్మారెడ్డి, పోతురాజు, నాగమణి, శ్రీను, కాంగ్రెస్ నాయకులు ఎం.డి హరుణ్, శంతన్ రామరాజు, నాజర్, పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి సహించేది లేదని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సంకర వీరయ్య, సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్యలు అన్నారు. సోమవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రశ్నించే హక్కులకు గ్యారెంటి ఇవ్వాలని హైదరాబాద్‌లో ఐదుగురి కంటే ఎక్కువ గుమిగూడవద్దని నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేయవద్దని పోలీస్ కమిషనర్ ఆనంద్ పేరుతో ఇచ్చిన ఆదేశాలు అప్రజాస్వామికంగా ఉన్నాయని వారు అన్నారు.




కాంగ్రెస్ పాలన కూడా బిఆర్ఎస్ పాలనలాగే ఉందని భిన్నంగా ఏమీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్‌లో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రాత్రి, పగలు పనిచేయాలని, ఇచ్చిన జీవో బానిసత్వాన్ని ప్రోత్సహించే విధంగా ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరుతో పదిసంవత్సరాలు కాలయాపన చేశారని విమర్శించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు కావోస్తున్నా ఏ ఒక్క హామిని పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. ఈ సమావేశంలో పాలడుగు భాస్కర్, సాదుల శ్రీనివాస్, రాజన్న, వీరయ్య, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో తల్లిప్రేమను మించింది మరోకటి లేదు

### -మూగ జీవుల్లో కూడా తల్లిప్రేమ అమోఘం

మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త:



ప్రపంచంలో తల్లిప్రేమను మించిన శక్తి మరోకటి లేదనడంలో అతిశయోక్తి లేదు. మూగ జీవులు కూడా తమ పిల్లలకు అపాయం వస్తే ఎదురుగా ఎంతటి వారున్నా వారిపై దాడి చేయడానికి వెనుకాడబోవు. వివరాల్లోకి వెళితే సోమవారం తెల్లవారు జామున మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్‌లో విపరీతంగా చలి వేస్తున్న క్రమంలో వానరాలు తమ తమ పిల్లలను కడుపులో పెట్టుకొని ఎలాంటి చల్లి తాకకుండా కంటికి కునుకులేకుండా జాగ్రత్తపడుతుండడంతో పలువురు ప్రయాణికులు ఆశ్చర్యంగా తిలకించారు. నేటి సమాజంలో మానవజాతిలో ఎవరికి వారు స్వార్థంగా వ్యవరిస్తూ కన్న తల్లిదండ్రులను సైతం రోడ్డున పడేస్తున్న అనేక సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. మానవజాతి కంటే మూగజీవుల ప్రేమ అమోఘం అంటూ ఆ దృశ్యాన్ని చూసిన వారు మూగజాతిని కొనియాడుతున్నారు. మూగ జీవుల ప్రేమను చూసైన నేటి సమాజం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందంటూ పలువురు భావోద్వేగానికి లోనైయ్యారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా చిల్లా నిరంజన్

దంతాలపల్లి,అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండల జర్నలిస్టుల కమిటీ అధ్యక్షునిగా చిల్లా నిరంజన్ 2వ సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఎంపిక కార్యక్రమానికి మండలంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరుకాగ ముఖ్య అతిథిగా టిజెఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఆధ్వరంలో సమావేశం నిర్వహించారు.జర్నలిస్టు మండల అధ్యక్షునిగా చిల్లా నిరంజన్,గౌరవ అధ్యక్షులుగా గుల్లగట్టు దాసు,పంతం సురేందర్,ప్రధాన కార్యదర్శులుగా ఉడుగుల ఐలేష్,ఉపాధ్యక్షులుగా అనపర్తి వీరన్న,కోశాధికారిగా మార్క వెంకన్న,సహాయ కార్యదర్శిగా పంతం విజేందర్,కార్యదర్శిగా మిడుతపల్లి సురేందర్,కార్యవర్గ సభ్యులుగా కొండ వెంకన్న,గౌరవ సలహాదారులుగా భూపతి కాశయ్యలను నియామకం చేశారు.



## నాసిరక విత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కురవి,అక్టోబర్28,ప్రభాతవార్త:



రైతులకు నాసిరకమైన విత్తనాలు సరఫరా చేసిన ఫర్టిలైజర్ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని బలపాల, రాజోలు, గుండ్రాతిమడుగు తదితర గ్రామాల్లో రైతులకు నాసిరక విత్తనాలు సరఫరా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన రైతులకు తక్షణమే న్యాయం చేయాలన్నారు. సంబంధిత అధికారులు రైతులకు న్యాయం చేయాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

కురవి,అక్టోబర్28,ప్రభాతవార్త:



పేదలు నిర్మించుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుడిసెవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావోస్తున్నా పేదలకు రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకుండా తాత్సారం చేయడం సబబు కాదని హితవుపలికారు. తిర్లాపురం రెవెన్యూ శివారు అసైన్డ్ భూమిలో వేసుకున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్రబద్ధీకరించి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరిచేయాలన్నారు. అర్హులైన వారందరికి ఆసరా పెన్షన్లు, రేషన్‌కార్డులు మంజూరి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, వెంకన్న, వీరన్న, మధు, మల్లమ్మ, అచ్చమ్మ, జానకి, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా అమ్మకాలకు పర్మిషన్ తప్పనసరి

ఇనుగుర్తి,అక్టోబర్ 28, ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా ఉపయోగించే దీపావళి టపాసులు విక్రయించే వారు తప్పనిసరిగ్గా బాణాసంచా అమ్మకాలకు సంబంధించి అనుమతి తప్పనసరి ఉండాలని కేసముద్రం ఎస్సై మురళిధర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....అనుమతులు లేకుండా టపాకులు అమ్మకాలు చేపడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తొర్రూరు వార్త

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నర్సింహులపేట,అక్టోబర్ 28,ప్రభాతవార్త



ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.సోమవారం మండలంలోని ఆజ్మీర తండాకు చెందిన అజ్మీర ఒడియా అనారోగ్యంతో మృతిచెందటంతో వారి కుటుంబాన్ని పరమార్శించి,ప్రగాడ సానుభూతితోపాటు అండగా ఉంటామని బరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇప్పటికైన ప్రభుత్వం ఇస్తామన్న 6 గ్యారెంటీలను అమలు చేయాలని,లేనియెడల ఆందోళన చేపడుతామని,బిఆర్ఎస్ కార్యకర్తలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హోలీ నాయక్,లింగ్య,భూక్య కృష్ణ,రంగా సక్ర తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నెల్లికుదురు,అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించిన 1993..94 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మునిగలవీడు సోమవారం ఘనంగా పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. సమ్మేళనాన్ని పురస్కరించుకుని వేదిక ద్వార తాము చిన్నతనంలో పాఠశాలల్లో జరిగిన తీపి జ్ఞాపకాలను ఒకరి తరవాత ఒకరు మాట్లాడుతూ గుర్తుకు చేసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు రాగి వీరభద్రావారీ,దేశబోయిన వీరమల్లు, దక్షిణామూర్తి, అంతయ్య,యాకిరెడ్డితోపాటు విద్యార్థిని,విద్యార్థులు వేదిక వ్యాఖ్యాతగా వ్యవహరించిన గొల్లపల్లి వెంకన్న గౌడ్,బత్తిని వెంకటేశ్వర్లు,యాకయ్య గౌడ్, నాగన్న, సమ్మయ్య ,వెంకన్న, సాయిలు, రమేష్, మల్లేష్, స్వర్ణలత,గీత,జయప్రధ,యాస్మీ ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డిఏ,పిఆర్‌సీపై తహాశీల్దార్‌కు వినతి

ఇనుగుర్తి,అక్టోబర్ 28, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ డిఏ,పిఆర్‌సీలను తక్షణమే పరిష్కారం చేయాలని కోరుతూ టిపియుఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్షలో బాగంగా సోమవారం తహాశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నరసింహారావుకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా అసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమనర్సయ్య చారి మాట్లాడుతూ... ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన 5డిఏలను,పెండింగ్ పిఆర్‌సిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల అధ్యక్షులు సామల రమేష్,జిల్లా కోశాధికారి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్‌శాఖ పొలంబాట

**కేసముద్రం,అక్టోబర్28,ప్రభాతవార్త:**
మండలంలోని ఇంటికన్నె గ్రామంలో సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ డిఈ విజయ్, ఏడిఈ ఎం.ఐలయ్యలు విద్యుత్ వినియోగం, ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్‌లు బిగించుకోవాలన్నారు. మోటార్లకు ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్‌లతో ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని రైతులు సొంతంగా ట్రాన్స్‌ఫార్మర్‌లు రిపేర్లు చేయరాదని తెలిపారు. ప్రభుత్వం



938రూపాయలకు నూతన విద్యుత్ కనెక్షన్ మంజూరి చేస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, లైన్‌మెన్ ఈశ్వర్, జెఎల్‌ఎం నరేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సేవలందించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ప్రభాతవార్త- సుబేదారి:**



ఆరోగ్య కేంద్రాలలో కనీస ప్రమాణాలను పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ నాణ్యత ప్రమాణాల కల్పనపై ప్రాథమికర ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, బస్తీ దవాఖానా, మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా, శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జాతీయ నాణ్యత ప్రమాణాలు గుర్తింపు లభించాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్, భవనాల మరమ్మతు పనులు, టాయిలెట్స్ తదితర వసతుల కల్పనకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మూడు బస్తీ దవాఖానాలలో, 10 ఆయుష్మాన్ ఆరోగ్య మంద్రిల్‌లు సీహెచ్‌సి కమలాకర్‌లను ఈ సర్టిఫికేషన్ కోసం అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కే.లలితాదేవి, డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ విజయ్‌కుమార్, టిఎస్‌ఎంఐడిసి అధికారులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల ఉద్యోగ జీవితంలో సంతృప్తి ఉంది

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :**
మూడు దశాబ్ధాల ఉద్యోగ జీవితంలో సంతృప్తి ఉందని కేయూ ఆడిట్ విభాగ సూపరింటెండెంట్ పురం రమేష్ అన్నారు. అక్టోబరు 31న తన ఉద్యోగ విరమణ సందర్భంగా తనతోపాటు 1992 వ సంవత్సరంలో క్లర్క్‌కం టైపిస్ట్‌లుగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఉద్యోగులు విశ్వవిద్యాలయ అతిథి గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సమావేశంలో సన్మానాన్ని స్వీకరించి మాట్లాడారు. ఈసందర్భంగా పురం రమేష్‌ను శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు. కార్యక్రమంలో డా.స్వర్ణలత, డా.ఎం.నరసింహరావు, డా.కోలా శంకర్, డా.ఎస్.సుజాత, పి.నిర్మల, హేమారాణి, ఓ.సారయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, ఎం.భాస్కర్, ఎం.శ్యాంకుమార్, లింగంపల్లి రాము, బి.నేతాజి, పంజాల శ్రీధర్, సురేష్‌బాబు, ఆర్.వెంకటేశ్వర్లు, సిహెచ్.ప్రణయ్‌కుమార్, ఆర్.శ్రీలతాదేవి, హరిగోవింద్‌సింగ్, కె.నర్సయ్య, డా.పృథ్వీరాజ్ వల్లాల పాల్గొన్నారు.



## టపాసుల దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

**-గూడూరు సిఐ బాబురావు**

**గూడూరు,అక్టోబర్28,ప్రభాతవార్త:**



దీపావళి పర్వదినం సందర్భంగా టపాసుల దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని గూడూరు సిఐ కె.బాబురావు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ టపాసులను గూడూరు రాంలీల మైదానంలో మాత్రమే విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టపాసులు విక్రయించాలని తమ ఇష్టానుసారంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో అక్రమంగా బాణాసంచా తయారి, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జన సంజార స్థలాల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**కేసముద్రం,అక్టోబర్28,ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా ఉపాద్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హోమ సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దారుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఉపాద్యాయుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ మండల అధ్యక్షుడు మండల రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాద్యాయులు భాస్కర్‌రావు, నర్సయ్యలు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28 ప్రభాతవార్త :**
ఈనెల 30వ తేదీనుంచి నవంబరు 3వ తేదీ వరకు తమిళనాడు, చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ (పురుషుల) టోర్నమెంట్‌కు కేయూ టీంను ఎంపికచేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఇ.రాజశేఖర్, ఎస్.సాంబరాజు, బి.విక్రమ్, జె.దేవేందర్, బి.సుమన్, ఎం.పవన్, బి.అఖిల్, బి.ప్రవీణ్, బి.సాయితేజ, ఎస్.అభిరాం, బొల్లికుంట, ఎ.రంజిత్‌కుమార్, టి.నాగరాజు ఉన్నారు. వీరికి డా.ఎంశ్రీనివాస్‌రెడ్డి, కోచ్‌గా పి.కృష్ణ, మేనేజర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. వీసీ ఆచార్య కె.ప్రనతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందించారు.






## ఉపాధి హామీ పనిలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**డిఆర్‌డిఓ జిల్లా అడిషనల్ అధికారి శాంత కుమారి**

**జిపిలో జరిగే పనిపై పంచాయతీ సెక్రెటరీ దే బాధ్యత ఫోటో రైట్ అప్ :**

**ప్రజా వేదికలో తనిఖీ చేస్తున్న శాంత కుమారి**

**కొత్తగూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-2024 సంవత్సరం 14వ విడత సామాజిక తనిఖీల్లో అధికారులు తప్పు తడాకనా నమోదు చేశారు. అట్టి వాటిని గ్రామ పంచాయితీలా వారీగా తనిఖీలు నిర్వహించగా వెలుగులోకి వచ్చాయి. గోవిందపురంలో రూ. 28215, ఓటాయిలో రూ. 11263, దుర్గారామ్‌లో రూ. 18488, రామన్నగూడ తండాలో రూ. 11637, గుంజేడు రూ. 28158, సాదిరెడ్డి పల్లిలో రూ. 6742, చెరువు ముందు తండాలో రూ. 20279, జంగవ్వని గూడెం రూ. 11965, గుండం చాలా రికవరీ చేయాల్సి వస్తుందని సామాజిక తనిఖీల్లో ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శి టిఏ, ఫ్ఏల వద్ద నుండి రికవరీ చేయాలని డిఆర్‌డిఓ శాంతకుమారి ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో చెట్లు నాటాలి మరియు మాస్టర్‌లపై సంతకాలు ఉండాలి. డబుల్ పేమెంట్‌లు రికవరీ చేయని పక్షంలో విధులు నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంబుడ్స్ మెన్ ఆదాము, సీఆర్పీ కొమురయ్య, ఏపీవో బీమ్లా నాయక్, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ తనికి బృందం అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- విద్యుత్ శాఖ పొలం బాటలో డిఈ విజయ్**

**గూడూరు,అక్టోబర్28,ప్రభాతవార్త:**



రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ డిఈ విజయ్ అన్నారు. సోమవారం మండలంలోని గుండెంగ గ్రామంలో నిర్వహించిన రైతుపొలం బాట కార్యక్రమంలో వారు మాట్లాడారు. రైతులు తమ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. ఆటో స్టాటర్‌లను తొలగించాలన్నారు. ప్రతి ఇంటికి మీటరు బిగించుకొని గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ పట్ల పలు జాగ్రత్తలు, సూచనలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గూడూరు,అక్టోబర్28,ప్రభాతవార్త:**
మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన రాంబాబు ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తన పదొవ తరగతి 1988-89 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు సోమవారం మిత్రుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుమారుడు శివకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణనాయక్, శ్రీనివాస్, రవీందర్, రామన్న, వెంకన్న, రాఘవేంద్రరావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



# మినరల్ పేరుతో దోపిడి

## ఎదేచ్ఛగా నీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు

### క్యాన్లతో కలుషిత జలాల విక్రయాలు

### కానరాని నిబంధనలు,పట్టించుకోని అధికారులు

**పరకాల,ప్రభాతవార్త:**

ప్రజల తాగునీటి అవసరాలు ఆసరా చేసుకున్నారు ఆ వ్యాపారులు. నీరు ఉన్న ప్రాంతం..రవాణాకు అనువుగా ఉండే ప్రదేశంలో గది అద్దెకు తీసుకొని బోరు వేసుకుంటారు.3 ఆటోలు,వంద క్యాన్‌లు కొనుగోలు చేసి..నలుగురు మనుషులను వర్కర్లుగా పెట్టుకుంటారు.ఉదయం లేచింది మొదలు పొద్దు పోయే వరకు మోటారుతో క్యాన్లలో నీటిని నింపుతూ..ఇంటిటికీ తిరుగుతూ అమ్ముతుంటారు.డబ్బులు పెట్టి కొంటున్నాము కాదా..మినరల్ వాటరే తాగుతున్నాం అనుకుంటారు.కాని..అవన్ని జనరల్ వాటర్ అనే విషయం సామాన్య ప్రజలకు తెలియదు.పరకాల డివిజన్‌లోని నడికూడ,ఆత్మకూర్,శాయంపేట,దామెర పరకాల పట్టణంతో పాటు గ్రామాల్లో అనుమతులు లేకుండా పుట్ట గొడుగుల్లా వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నా.అనుమతి లేని ప్లాంట్ల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారం యదేచ్ఛగా సాగుతోంది.ఇండ్ల మధ్యలో ఈ నీటి శుద్ధి కేంద్రాలు ఉండడం రేయింబవల్లు బోర్ల ద్వారా నీటిని తోడేస్తున్నారు.దీంతో ఆ కేంద్రాల సమాపంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.ప్రజల అమాయత్వాన్ని,అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు.కొన్ని ప్రాంతాలలో బోరు నీటినే మినరల్ వాటర్‌గా పేర్కొంటూ దండుకుంటున్నారు.దీంతో శుద్ధి నీరే కదా అని తాగేస్తున్న జనం రోగాల భారిన పడుతున్నారు.ఈ నేపద్యంలో మిరల్ వ్యాపారంపై ఫుడ్ సేఫ్టీ,రెవెన్యూ,పురపాలక సంఘం అధికారులు దృష్టి సారించడం లేదు.

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు**

పరకాల డివిజన్ పరిదిలో రోజు రోజుకు మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.ఐఎస్ఐ నిబందన ప్రకారం లైసెన్స్ పొందకుండానే నీటి వ్యాపారాలకు తెర తీస్తున్నారు.కనీస నిబందనలు పాటించకుండా పలు ప్లాంట్లలో మినరల్ వాటర్ పేరుతో నీటి వ్యాపారం జోరుగా సాగుతుంది.దీంతో చిన్న చిన్న హోటళ్ళ నుండి రెస్టారెంట్ల వరకు,మద్య తరగతి,దిగువ వర్గాలు సైతం మినరల్ వాటర్ క్యాన్‌లు కొనుగోలు చేయడంతో వ్యాపారం ఊపందుకుంది.ఫలితంగా నిబందనలు పక్కన పెట్టిన యజమానులు సంపాదనే ధ్యేయంగా నిర్వహిస్తున్నారు.

**పర్యవేక్షణను గాలికొదిలేసిన అధికారులు**

నిబందనలు పాటించని వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ లేకపోవడంతో వాటర్ ప్లాంట్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.ఇప్పటి వరకు ఎలాంటి తనిఖీలు లేకపోవడంతో యదేచ్ఛగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు.ఫుడ్ కంట్రోలర్ లీగల్ మేట్రాలజీ,రెవెన్యూ,మెన్సిపల్ శాఖలు వాటర్ ప్లాంట్లపై నియంత్రణ కలిగి ఉంటాయి.అయితే మామూళ్ల మత్తులో ఆ శాఖల అధికారులు ప్లాంట్ల వైపు కొన్నేళ్లుగా కన్నెత్తి చూడకపోవడంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని స్పష్టమౌతుంది.కనీస పరిశుభ్రత పాటించకుండా రోజూ అదే క్యాన్లలో నీటిని నింపి విక్రయించడంతో ఉదర సబందమైన వ్యాదులు వస్తున్నాయి.సాదారణ ఇళ్లకు సరఫరా చేస్తే క్యాను ఒక్కో దానికి రూ.15 నుండి 30 వరకు వసూలు చేస్తున్నారు.అయితే ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు.

**ఆ నీరు తాగితే అనారోగ్యం కొన్నట్టే**

శుద్ద జలం పేరుతో ప్రతీ రోజూ లీటర్ల కొద్ది తాగుతున్న నీటితో ప్రజలకు తెలియకుండానే అనారోగ్య సమస్యలు వచ్చి పడుతున్నాయి.కనీస నాణ్యత ప్రమాణాలు లేకుండా నేరుగా బోరు నీటినే మినరల్స్ తీసేసి క్యాన్లలో నింపి ఫ్రిడ్జలలో కూలింగ్ పెట్టి అమ్ముతుండడంతో వాటి నాణ్యతను ప్రజలు గుర్తించలేకపోతున్నారు.దీంతో కాలక్రమేణా ఉదర(కడుపు నొప్పి) సంబందమైన సమస్యలు అధికంగా ఎదురవుతున్నాయి.



# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగిన సమాచారం అందించి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 91ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం సంబందిత అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు ఎడి ఎస్.ఎల్.ఆర్ నర్సింహమూర్తి, డిపిఒ హరిప్రసాద్, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, కిరణ్‌కుమార్, ఈఈ బీమ్లనాయక్, సురేష్, మరియన్న, వెంకటరమణ, ప్రేమ్‌కుమార్, కృష్ణవేణి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కారం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధింత పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లడుతూ..ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 23 మంది బాధితుల నుంచి ఆర్జీలను స్వీకరించి, వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ, సీఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, స్వచ్ఛందంగా సేవల్ని వినియోగించుకోవాలని ఎస్పి కోరారు.



# ఇండ్లు లేని నిరుపేదల వివరాలు సేకరించాలి

**మహబూబాబాద్,అక్టోబర్28,ప్రభాతవార్త:**

జిల్లాలో క్షేత్రస్థాయిలో ఇండ్లులేని నిరుపేదల వివరాలను సేకరించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్, ఇంజనీరింగ్ సిబ్బంది చైతన్యకుమార్, ఈశ్వరయ్యలు అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడుతూ ఇండ్లులేని వివరాలను పారదర్శకంగా సేకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శికి లాగిన్ ఐడి ఇవ్వడం జరుగుతుందని వారు నమోదు చేసిన వివరాలను ఎంపిడిఓ స్థాయిలో ఆమోదం తెలిపిన తర్వాత జిల్లా నోడల్ అధికారి సర్వే వివరాలను గుర్తిస్తారన్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్‌రాజు, జెడ్పి డిప్యూటి సీఈవో నర్మద, ఎంపిడివోలు, సురేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేలో పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

సామాజిక మరియు ఆర్థిక సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సామాజిక ఆర్థిక సర్వే, ధాన్యం కొనుగోళ్ళు, నవంబర్ 2వ తేదిన రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు హన్నకొండ నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహనకలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైనా డేటా ఎంట్రీ ఆపరేట్లను సిద్దం చేయాలని తెలిపారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వేలో పాల్గొననున్న ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 933 బ్లాకులు ఏర్పాటు చేశామని ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదిన ఉదయం 10 గంటలకు 6హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర బిసి కమిషనర్ చైర్మన్, సభ్యులు అన్ని వర్గాల సమగ్ర సమాచార సేకరణ ప్రక్రియపై నిర్వహి ంచనున్న ప్రజాభిప్రాయ సేకరణపై ప్రజలు కుల సంఘాల నాయకులు, మేధావులు, సంచార జాతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న బిసి సంక్షేమ అధికారి కార్యాలయంలో విజ్ఞాపనలు అందజేయాలని తెలిపారు. బీసీ కమిషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిపై వివరణాత్మక నివేదికను రూపొందించనున్నారని తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు మండల, గ్రామ స్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో కొనుగోలుకు సన్నదంగా ఉండాలని సబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశం చిందని, ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ అవినాష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

